



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 301 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 6 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి

హాజ్ యాత్రకు ఇప్పటి వరకు 2,222 దరఖాస్తులు

మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ

మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశం

విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి

రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం -

## ఉక్రెయిన్‌పై దాడి.. రష్యాకు మద్దతుగా పాక్, చైనా సైనికులు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరపున చైనా, పాకిస్తాన్ దళాలు పాల్గొంటున్నాయి
- ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యాకు పలు దేశాలు సహకరిస్తున్నాయి
- ఆయా దేశాల నుంచి సైనికులు వస్తున్నారు.

# పీ4.. పేద కుటుంబాలకు పెద్ద అండ

- సంక్షేమం, సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని
- పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం
- సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం
- మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది



విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి

పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, - మిగతా3లో



## ఉత్తర కాశీలో ఉత్పాతం

- ధరాలీ గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద
- నలుగురి దుర్మరణం
- వరదల్లో చిక్కుకున్న 60 నుంచి 70 మంది..
- శిథిలాల కింద మరో 12 మందిదాకా..
- ప్రధాని దిగ్భ్రాంతి.. సహాయక చర్యలకు ఆదేశం

## సంబంధాలు ఉన్నత స్థాయికి



- ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్‌తో ప్రధాని మోదీ భేటీ
- తొమ్మిది ఒప్పందాలపై సంతకాలు
- వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటన, అమలు..
- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, సౌభాగ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి

# తప్పుడు సాక్ష్యాలతో కేసులు.. బాబు పాలనంతా అన్యాయమే

- న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు
- తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారు
- పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది
- న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు
- పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు
- న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం
- చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం



విశ్వం వాయిస్ న్యూస్ తాడేపల్లి


ఏపీలో చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం.. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ, తప్పుడు కేసుల్లో బాధితుల తరపున న్యాయవాదులు నిలబడాలన్నారు. న్యాయవాదుల సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు అంటూ హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల భేటీ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్.. 'రాష్ట్రంలో ప్రత్యేకమైన - మిగతా3లో



## మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం

- వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడింది
- ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం
- రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించాం
- పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

## సాగర గర్భంలో.. రహస్యాల అన్వేషణ



- 'డీప్ ఓషన్ మిషన్' చేపట్టిన కేంద్ర ప్రభుత్వం
- విలువైన వనరులను వెలికితీయడమే లక్ష్యం
- ఇందుకోసం మత్స్య-6000 వాహనం రెడీ
- పరిశోధనకు ముగ్గురు వెళ్లేలా రూపకల్పన

## మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తాం

- రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ
- ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయి
- రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం
- నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం



విశ్వం వాయిస్ న్యూస్ విశాఖపట్నం

రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూ త్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఏటీఎం కార్డు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. - మిగతా3లో



## ప్రతిపక్షాలది స్వీయ విధ్వంసం

- ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ భేటీలో మోదీ వ్యాఖ్య
- ప్రత్యేక చర్చలో ప్రతిపక్ష నేతలు ప్రభుత్వం ముందు నిలవలేక ఓటమి పాలయ్యారు
- ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వచ్చిన ఒకేఒక్క అవకాశాన్ని కూడా వారు వినియోగించుకోలేకపోయారు

# ఉత్తర కాశీలో ఉత్పాతం

ఉత్తర కాశీ

ఒక్కసారిగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న ధరాలీ గ్రామం సగభాగం తుడిచిపెట్టుకుపోయింది. అక్కడి ఇళ్లు, కార్లు, చెట్లు వరదల్లో కొట్టుకుపోయాయి. 60 నుంచి 70 మంది ఈ వరదల్లో చిక్కుకుపోయారు. కనీసం నలుగురు మరణించారు. మరో 12 మందిదాకా శిథిలాల కింద ఉండి ఉంటారని భావిస్తున్నారు. ఖీర్ గంగా నది పరీవాహక ప్రాంతంలో మంగళవారం ఉదయం మేఘ విస్ఫోటంతో ఒక్కసారిగా విరుచుకుపడ్డ బురదతో కూడిన వరద.. అతి వేగంగా ధరాలీ గ్రామంలోకి దూసుకొచ్చింది. దీంతో 3, 4 అంతస్తుల భవనాలూ పేకమేడల్లా కుప్పకూలి వరదలో కొట్టుకుపోయాయి. ధరాలీలో 20 నుంచి 25 హోటళ్లు, హోంస్టేలు వరదలో కొట్టుకుపోయాయి. ఈ గ్రామానికి సమీపంలోని కొండకు మరోవైపున చీలిపోయిన వరద.. సుక్కీ గ్రామాన్నీ ముంచెత్తింది. ఈ ప్రాంతంలో వర్షాలు మంగళవారం మధ్యాహ్నానికీ ఆగలేదు. దీంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలా మంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు తెలిపారు. ఆకస్మిక వరదలతో తప్పించుకునే మార్గం లేకపోయిందని వివరించారు. వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడటంతో 163 రోడ్లు మూసుకుపోయాయి. అందులో 5 జాతీయ, 7 రాష్ట్ర, 2 సరిహద్దు రహదారులున్నాయి.
సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాయి. మిగిలిన ప్రాంతాల నుంచి సహాయక బృందాలు చేరుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
ధరాలీలో 40 నుంచి 50 ఇళ్లు కొట్టుకుపోయాయని



ఉత్తరాఖండ్ ముఖ్య కార్యదర్శి ఆర్‌కే సుధాంశు తెలిపారు. హెలికాప్టర్ వెళ్లడానికీ వాతావరణం సహకరించడం లేదని వెల్లడించారు.
ఆకస్మిక వరదలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యాయి. బురద కొట్టుకువచ్చిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయి.
ఉత్తర కాశీలో ఆకస్మిక వరదలపై ప్రధాని మోదీ స్పందించారు. చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. సహాయక చర్యల్లో ఎలాంటి లోపం లేకుండా చూడాలని సీఎం పుష్కర్‌సింగ్ ధామికి ఫోన్‌లో సూచించారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. సీఎం ధామితో మాట్లాడారు. ఏడు సహాయక బృందాలను పంపుతున్నట్లు ఆయనకు తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.
సహాయక చర్యలకు 150 మంది సైనికులను ఘటనా స్థలానికి పంపినట్లు సైన్యం ప్రకటించింది.

# సాగర గర్భంలో.. రహస్యాల అన్వేషణ

చంద్రుడు, అంగారకుడి గురించి తెలిసినంతగా మనకు సముద్రాల గురించి అవగాహన లేదు. అత్యంత స్వచ్ఛమైన, మనిషి నీడ కూడా తాకని వాతావరణాలే కాదు.. మనకు తెలియకుండా దాగి ఉన్న విలువైన వనరులు సైతం విశాలమైన సముద్రాల్లో నిక్షిప్తమై ఉండొచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. సముద్రం లోపల ఉన్న ఈ విస్తారమైన ప్రాంతాలను అన్వేషించే ప్రయత్నంలో మనదేశం సాహసోపేత 'డీప్ ఓషన్ మిషన్ 'కు శ్రీకారం చుట్టింది. ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లాను పంపినట్టే.. సముద్ర గర్భంలోకి మనుషలను పంపే దిశగా సముద్రయాన్ ప్రాజెక్టుతో అడుగు ముందుకేసింది. భారత సముద్ర జలాల పరిధిలో విలువైన ఖనిజాలు, ఇంధన వనరులు, ప్రత్యేక జీవవైవిధ్యం వెలికితీయడం లక్ష్యంగా సముద్రయాన్ ప్రాజెక్టు ప్రారంభం అయింది. లోతైన సముద్ర అన్వేషణకు సంబంధించి సముద్రయాన్ ప్రాజెక్టులో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ ఐఓటీ), భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు మత్స్య%–%6000 వాహనం అభివృద్ధి చేశారు. ఇటీవలే ఈ వాహనానికి కీలక వెల్డింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు.
లక్ష్యాన్ని సాధించడానికి..: 'ప్రస్తుతం మహాసముద్రాల గురించి మనం అర్థం చేసుకున్నది కేవలం 5 శాతమే. 95 శాతం ఇప్పటికీ రహస్యంగానే ఉంది. విశాలమైన సముద్రపు అడుగుభాగాన్ని అర్థం చేసుకోవడానికి మరిన్ని అన్వేషణలు అవసరం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి భారత్‌కు సముద్రయాన్ మిషన్ తోడ్పడుతుంది' అని మిషన్ ను చేపట్టిన భారత ప్రభుత్వ భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ భావిస్తోంది.
ఈ మిషన్ లో భాగంగా మనుషులను సముద్రమట్టానికి 6,000 మీటర్ల లోతుకు పంపుతారు. గుండ్రని సబ్‌మెర్సిబుల్ నౌక అయిన మత్స్య%–%6000 ద్వారా సముద్రపు లోతుల్లోకి వెళ్లి పరిశోధనలు సాగిస్తారు. నౌక వ్యాసం 2,260 మిల్లీ మీటర్లు. 80 మిల్లీ మీటర్ల మందంతో నౌక గోడ తయారైంది. టైటానియం%–%మిశ్రమంతో రూపొందిన గోడలు తీవ్రమైన బాహ్య ఒత్తిళ్లను, %–%3 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలను తట్టుకోగలవు.

**ఇప్పటికే పలు పరీక్షలు...:**
సముద్రంలో జీవ, నిర్జీవ వ్యవస్థలను అంచనా వేయడానికి, లోతైన సముద్ర పర్యాటకానికి గల అవకాశాలకు కొత్త దారులు తెరుస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రయోగం దశలవారీగా చేపట్టేలా ప్రణాళిక రచించారు.
సిబ్బందితో, అలాగే సిబ్బంది లేకుండా ఈ వాహనంతో 2025 జనవరి, ఫిబ్రవరిలో పలు పరీక్షలు పూర్తి చేశారు. 500 మీటర్ల లోతుకు వెళ్లే కీలక పరీక్ష 2025



చివరి నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ పరిధిలో మత్స్య%–%6000 వాహనం వెళ్లి రావడానికి 8 గంటల సమయం పడుతుంది. ముఖ్యమైన ఇంధన, ఖనిజ వనరులు అయిన మీథేన్ , కోబాల్ట్ అన్వేషణ సైతం సాగిస్తారు.

**రూ.4,077 కోట్ల నిధులు..**
డీప్ సీ మైనింగ్ మెషీన్ డిజైన్ సైతం పూర్తి అయింది. గత ఏడాది అండమాన్ సమీపంలో 1,173 మీటర్ల లోతుకు వెళ్లి 100 కిలోలకుపైగా కోబాల్ట్ ఆధారిత పాలీమెటాలిక్ నోడ్యూల్స్‌ను (లోహపు రాళ్లు) ఈ మెషీన్ సేకరించింది. ఈ ప్రాంతంలో 47 లక్షల టన్నుల నికెల్, 42.9 లక్షల టన్నుల కాపర్, 5.5 లక్షల టన్నుల కోబాల్ట్, 9.25 కోట్ల టన్నుల మాంగనీస్ నిల్వలు ఉన్నట్టు అంచనా వేశారు. ఇక సర్వే, అన్వేషణ కోసం పరిశోధన నౌక నిర్మించేందుకు ప్రభుత్వం ఆర్డర్ చేసింది. కేవలం ఈ నౌక కోసం రూ.1,277 కోట్లు ఖర్చు చేస్తున్నారు. సముద్ర జీవశాస్త్ర అధ్యయనం కోసం అధునాతన మెరైన్ సెంటర్ రూ.692 కోట్లతో తమిళనాడులో ఏర్పాటుచేస్తున్నారు. కేంద్రం డీప్ ఓషన్ మిషన్ కు 2021%–%2026 మధ్య రూ.4,077 కోట్లు వెచ్చించనున్నట్టు ప్రకటించింది. ఈ ఏడాది మార్చి నాటికి సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేశారు. హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్లు, పశ్చిమ హిందూ మహాసముద్రంలో 10,000 చ.కి.మీ. పరిధిలో సర్వే, అన్వేషణ కొనసాగిస్తారు.
' మత్స్య%–%6000 వాహనం 6,000 మీటర్ల లోతులో 12 గంటల వరకు నిరంతర కార్యకలాపాలు సాగించేలా రూపొందుతోంది.
' హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్లు, పశ్చిమ హిందూ మహాసముద్రంలో 10,000 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే, అన్వేషణ చేపడతారు.
' సిబ్బందితో, అలాగే సిబ్బంది లేకుండా ఈ వాహనంతో 2025 జనవరి 22 నుంచి ఫిబ్రవరి 14 వరకు పలు పరీక్షలు పూర్తి చేశారు.
' అండమాన్ సమీపంలో 47 లక్షల టన్నుల నికెల్, 42.9 లక్షల టన్నుల కాపర్, 5.5 లక్షల టన్నుల కోబాల్ట్, 9.25 కోట్ల టన్నుల మాంగనీస్ నిల్వలు ఉన్నట్టు ప్రాథమికంగా అంచనా వేశారు.
' దశలవారీగా పరీక్షలు పూర్తి చేసుకుని 2026 చివరినాటికి మిషన్ కార్యరూపంలోకి రానుంది.

**2026 చివరినాటికి..**
మత్స్య%–%6000 వాహనం 6,000 మీటర్ల లోతులో 12 గంటల వరకు నిరంతర కార్యకలాపాలు సాగించేలా రూపొందుతోంది. అలాగే లోతైన నీటి పరిశీలన, అన్వేషణను నిర్వహించడానికి అత్యవసర సమయాల్లో 96 గంటల వరకు పనిచేయగలిగే సామర్థ్యమూ దీని ప్రత్యేకత. దేశీయంగా అభివృద్ధి చేసిన వెయ్యికి పైగా విడి భాగాలు, వందలాది సాంకేతికతలు వాహన తయారీలో వినియోగించారు. 25 టన్నుల బరువుండే ఈ అత్యాధునిక వాహనంలో ముగ్గురు ప్రయాణించొచ్చు. దశలవారీగా పరీక్షలు పూర్తి చేసుకుని 2026 చివరినాటికి మిషన్ కార్యరూపంలోకి రానుంది. డీఆర్‌డీఓ, ఐఐటీలు, భారత నావికా దళం, మిశ్ర ధాతు నిగమ్ తదితర సంస్థలు కూడా ఈ మిషన్ లో పాలుపంచుకున్నాయి.

## 'రాహుల్ వ్యాఖ్యలు సరైనవే..

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు నిన్న మందలించిన సంగతి తెలిసిందే. రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. "రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు" అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. "నిజమైన భారతీయుడు ఎవరు అనేది వారు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్నికి ప్రశ్నలు సంధించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత" అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరు, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక గాంధీ తెలిపారు.

## సంబంధాలు ఉన్నత స్థాయికి

న్యూఢిల్లీ

భారత్, ఫిలిప్పీన్స్ దేశాలు ఇష్టపూర్వకంగా మిత్రులుగా, విధిలిఖితం వల్ల భాగస్వాములుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన మంగళవారం ఢిల్లీలో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్.మార్కోస్ జూనియర్‌తో భేటీ అయ్యారు. భారత్%–%ఫిలిప్పీన్స్ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించారు. రక్షణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని తీర్మానించారు. మోదీ, ఫెర్డినాండ్ సమావేశం సందర్భంగా తొమ్మిది ఒప్పందాలపై భారత్, ఫిలిప్పీన్స్ సంతకాలు చేశాయి. వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటన, అమలు.. రెండుదేశాల సైన్యాల మధ్య చర్చలకు సంబంధించిన నియమ నిబంధనలు.. అంతరిక్ష రంగంలో సహకారానికి సంబంధించి ఈ ఒప్పందాలు కుదిరాయి. భేటీ అనంతరం ప్రధాని మోదీ, అధ్యక్షుడు ఫెర్డినాండ్ మీడియాతో మాట్లాడారు. హిందూ మహాసముద్రం నుంచి పసిఫిక్ సముద్రం దాకా రెండు దేశాలు ఉమ్మడి విలువలతో ఐక్యంగా పని చేస్తున్నాయని మోదీ ఉద్ఘాటించారు. యాక్ట్ ఈస్ట్ పాలసీతోపాటు 'మహాసాగర్'లో ఇండియాకు ఫిలిప్పీన్స్ అత్యంత కీలకమైన భాగస్వామి అని స్పష్టంచేశారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, సౌభాగ్యానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఇండో%–%పసిఫిక్‌లో నౌకలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు. భారత్%–%ఫిలిప్పీన్స్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని నిర్ణయించడం పట్ల చాలా గర్విస్తున్నామని వ్యాఖ్యానించారు. కీలక రంగాల్లో పరస్పర సహకారానికి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

**ప్రత్యేక స్టాంప్ విడుదల**
భారత్%–%ఫిలిప్పీన్స్ సంబంధాలకు 75 ఏళ్లు పూర్తి కాబోతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్మారక తపాలా బిళ్లను మోదీ, ఫెర్డినాండ్ విడుదల చేశారు. పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండించినందుకు ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిపక్షాలది స్వీయ విధ్వంసం

దిల్లీ



'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు పట్టుబట్టి విపక్షాలు తమను తామే దెబ్బతీసుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. పార్లమెంటులో ఈ అంశంపై ప్రత్యేక చర్చలో ప్రతిపక్ష నేతలు ప్రభుత్వం ముందు నిలవలేక ఓటమి పాలయ్యారన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి వచ్చిన ఒకేఒక్క అవకాశాన్ని కూడా వారు వినియోగించుకోలేకపోయారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మంగళవారం ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. దేశ భద్రత విషయంలో విపక్షాల ధోరణి, నేతల్లో అభిప్రాయ భేదాలు పార్లమెంటు చర్చలో బయటపడ్డాయని, ఇలాంటి ప్రతిపక్ష నేతలను ఇంకెక్కడా చూడలేదని వ్యాఖ్యానించారు. ఎప్పుడూ రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు తాము అధికారంలో ఉన్నప్పుడు జమ్మూకశ్మీర్‌లో దానిని అమలుచేయలేదని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో కూటమిలోని పార్టీల కంటే భాజపా బలహీనంగా ఉందని, అలాంటిచోట ఎన్డీయే పక్షాలు వివిధ కార్యక్రమాల్లో ఉమ్మడిగా పాల్గొనాలని సూచించారు. దేశ సార్వభౌమత్వం, రక్షణల గురించి చిన్నపిల్లాడిలా, నిరాధారంగా వ్యాఖ్యలు చేసే నేతకు సుప్రీంకోర్టు తగిన పాఠం చెప్పిందని పరోక్షంగా రాహుల్‌గాంధీని విమర్శించారు

## భారత్‌కు మరోసారి ట్రంప్ బెదిరింపులు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి బెదిరింపులకు దిగారు. మరో 24 గంటల్లో భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు. భారత్‌తో వ్యాపారం చేయడం కష్టంగా ఉందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుం టున్నట్లు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారతదేశంపై కఠినమైన టారిఫ్‌లు (ఆంక్షలు) విధించబోతున్నట్లు హెచ్చరించారు. కారణం?రష్యా నుంచి భారత్ భారీ ఎత్తున చమురును కొనుగోలు చేస్తుంది. ఆ చమురును ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. లాభాలు అర్జిస్తోంది'అని ట్రంప్ ఆరోపించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇండియా రష్యా చమురును కొనుగోలు చేస్తోంది.. దానిని లాభాల కోసం అమ్ముతోంది. భారత్.. రష్యా నుంచి చేస్తున్న కొనుగోళ్లు, అమ్మకాలు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని మరింత ప్రోత్సహిస్తోంది. అందుకే భారత్‌పై మరింత టారిఫ్‌ను విధిస్తాము' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో గంటల వ్యవధిలో భారత్‌పై ట్రంప్ మరోసారి బెదిరింపులకు దిగారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని లేదంటే 24 గంటల్లో మరోసారి భారత్‌పై ఇప్పటికే విధిస్తున్న టారిఫ్‌లను మరింత పెంచుతామని బెదిరింపులకు దిగారు.

## ఆ సుంకాలపై చర్చలకు అమెరికా అంగీకరించలేదు: కేంద్రం



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023–24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024–25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించము

- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లాలో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ల నిర్వహణ.
- కార్డన్ అండ్ సెర్చ్ లో నాటు సారా ,193 నెంబర్ లేని, రికార్డు లేని ద్విచక్ర వాహనాలు సీజ్.
- సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించినా అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు.
- పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా.
- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచివేసేందుకు గాను మంగళవారం తెల్లవారుజామున జిల్లాల్లో వివిధ పోలీసు స్టేషన్ పరిధిలో జోనల్ డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో పోలిసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా టీములుగా ఏర్పడి విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ ను జిల్లా పోలీసులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలలో ప్రతిరోజు ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లాలోని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేసి మద్యం, నాటు సారా, గంజాయి, మందు గుండు సామగ్రి, అక్రమ నిల్వలపై దాడులు నిర్వహించామన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులను ఉపేక్షించబోమని అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.

## నేరాల కట్టడికి డ్రోన్ కెమెరాలతో నిఘా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టారు. బహిరంగంగా మద్యం, గంజాయి సేవించడం, వినియోగం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు, నేరాల కట్టడికి డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. గోదావరి నది పరివాహక ప్రాంతాలు, పాడుపడిపోయిన ఇల్లు, తోటల పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట,ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ నేరాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగింది.

## యూనియన్ బ్యాంకు ఖాతాదారులు ఎక్కువ సర్వీస్ తక్కువ




**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** స్థానిక రావులపాలెం మండలం రావులపాలెం మెయిన్ బ్యాంక్ అయినా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతంలో సింగల్ బ్రాంచ్ గా ఉన్న ఈ బ్యాంకు మూడు బ్యాంకులో ఈ బ్యాంకులో విలీనం చేయడం వలన ఆధార్ లింక్ కూడా ఇక్కడే ఇవ్వడం వలన కస్టమర్లకు సర్వీస్ చాలా కష్టంగా అవుతుందని సోమవారం వచ్చిందంటే ఇక ఆరోజు బ్యాంకులో నిలబడడానికి చోటు కూడా లేని పరిస్థితి. ఏ చిన్న పనికి బ్యాంకుకు వచ్చిన గంటలు తరబడి వేచి చూడవలసిన పరిస్థితి ఉందని బ్యాంకు కస్టమర్లు ఎక్కువ అవ్వడంతో స్టాఫ్ తక్కువగా ఉండటం వల్ల కస్టమర్లకు సరైన సర్వీసు ఇవ్వలేకపోతున్నామని స్టాఫ్ చెప్పడం జరిగిందని ఈ సమస్యకి పరిష్కార దిశగా బ్రాంచ్ అధికారులు ఒక నిర్ణయం తీసుకుని స్టాఫ్ ను పెంచి కస్టమర్లకి సరైన సర్వీసు ఇప్పించగలరని ఖాతాదారులు తెలియజేసుకుంటున్నారు.

## పొడగట్లపల్లిలో గేదెల చోరీ

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** స్థానిక రావులపాలెం మండలం పొడగట్లపల్లి శివారు వినాయకపాలెం దగ్గరలో పాకలో ఉన్న గేదెలను బుధవారం 30/72025 నగుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని గ్రామస్తులు తెలియజేశారు. యాళ్ళ సత్యనారాయణ అను రైతువి రెండు గేదులు వీటి సోమయ్య అను రైతువిఒకపాడే గేదె పోయినట్లుగా తెలియజేశారు. ఈ గేదెలు ఖరీదు సుమారు రెండు లక్షలు ఉంటుందని ఈ పాడు గేదెల మీద ఆధారపడి బ్రతుకుతున్న మాకు న్యాయం చేయాలని నేరస్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని రైతులు కోరుకుంటున్నారు.. పోలీసులు వచ్చి కేసు నమోదు చేసుకున్నారని సిసి ఫుటేజ్ ఆధారంగా ఆ దొంగల కోసం గాలిస్తున్నామని తెలియజేశారని చెప్పారు. ఈ గేదెల దొంగతనంతో గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నామని, రాత్రిపూట గేదెలసాలలో గేదెలు కట్టి రైతులు తమనివాసానికి వెళ్ళిపోతున్నామని, ఇలాంటి సంఘటన వలన ఆవులకు గేదెలకు పాడి పంటలకు రక్షణ లేక ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు. ఈరోజుకి పోలీసువారి నుండి పోయిన గేదెల గురించి సమాచారం ఏమి తెలియలేదని బాధితులు తెలియజేశారు.

## ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులు రూ.10లక్షలతో ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్):** మండల పరిధిలో సూర్యారావుపేటలో ఓఎన్జీసీ సీఎస్ ఆర్ నిధులు రూ.10 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం భూమి పూజ పలువురు నాయకులు నిర్వహించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు స్వర్ణలత, తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, పినపళ్ళ సర్పంచ్ సంగీత సుభాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, రామానుజల శేషగిరిరావు, కాలా సాయిబాబు, కాలా జయరాజు, కాలా సూరిబాబు, ప్రసాద్, మానేపల్లి శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులను వెంటనే అమలు చేయాలి



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** జర్నలిస్టుల హక్కులను వెంటనే అమలు చేయాలని కొత్తపేట నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అసోసియేషన్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు మంగళవారం కొత్తపేట ఆర్డీవో కార్యాలయం వద్ద జర్నలిస్టులు దినోత్సవం సందర్భంగా జర్నలిస్టుల ఎదుర్కొంటున్న డిమాండ్లతో ఆందోళన చేపట్టారు జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులను రెన్యువల్ చేయాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీనియర్ రిటైర్మెంట్ జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని నినాదాలు చేశారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిని(ఏ.ఓ) శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరవలి వెంకటేశ్వరరావు,కార్యవర్గ సభ్యులు దేగల బాబీ,నామాడి శివాజీ,ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు,కొండేటి గంగాధర్, సీనియర్ జర్నలిస్ట్ లు కుంపట్ల త్రిమూర్తులు,జగతా రాంబాబు,పెనుమల్ల నాగు,దారపురెడ్డి సాయి మెహర్, అడపా ప్రసాద్, ముదునూరి ప్రసాదరాజు,చోడపనీడి ఏసు,తక్కెళ్ల అర్జున్, విళ్ళ విక్రమరావు, శ్రీఖాకోళ్ళపు బాబీ,బొరుసు సాయి, గుత్తుల రాజు, అత్తిలి చిరంజీవి, యలగన బాలకృష్ణ,పువ్వుల నవీన్,గంగ్రోతు సురేష్,కాళ్ళకూరి సతీష్, ఏపీయుడబ్ల్యూజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథరైజేడ్ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ఆఖరి అవకాశం

### అమ్ముడా చైర్మన్ స్వామి నాయుడు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అముడా పరిధిలో చాలా అనధికార లేఔట్లు ఉన్నాయని వాటి క్రమబద్ధీకరణకు ఇది మంచి అవకాశమని అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు అన్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పై లైసెన్స్ సర్వేయర్లు, ఇంజినీర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 రోజులు పాటు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అనాథరైజ్డ్ లేఅవుట్లో ప్లాట్ కొన్నవారు ఉపయోగించుకోవాలని స్వామి నాయుడు అన్నారు. ప్లానింగ్ ఆఫీసర్ ఎ.సత్యమూర్తి మాట్లాడుతూ ఎల్. ఆర్. ఎస్. పథకం పై అన్ని రూల్స్ గురించి దరఖాస్తు చేయు విధానం పై విపులంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనెలా చెయ్యాలని, ఈ పథకం లో దరఖాస్తు చేయుటకు చివరి తేదీ అక్టోబర్ 24 అని అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ పి. ఉమామహేశ్వరరావు అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిట్టిబాబు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు




**రామచంద్రపురం మండలం విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం మాలపాడు గ్రామంలో కోడ్ నెంబర్ 239 అంగన్వాడి సెంటర్ ఆగస్టు 1 నుండి 7 వ తేదీ వరుకు తల్లి పాలు వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వరహాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా తల్లిపాలు వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉదేశించి వరలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పుట్టిన తన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రిపాలను తన బిడ్డకు పట్టించాలని తల్లిపాలు పట్టడం వల్ల పుట్టిన పిల్లలు ఆరోగ్యవంతంగా పోషక లోపాలు లేకుండా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు.అంగనవాడి పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బాల సంజీవిని కిట్ల లో నాణ్యమైన రెండు కేజీలు సోడుపిండి,కేజీ అటుకులు,1/2 కేజీ బెల్లం, పావు కేజీ ఎండు ఖర్జూరం, 250 గ్రాముల వేరుశెనగ, చిక్కీలు వీటితోపాటు మూడు కేజీల నాణ్యమైన రైస్,కేజీ కందిపప్పు,1/2 కేజీ పామ్ ఆయిల్,ఐదు లీటర్ల పాలు,25 కోడిగుడ్డులు మెనూ ప్రకారంగా అందించడం జరుగుతుందని గర్భిణీ బాలింతలకు వివరించారు. గర్భిణీ బాలింతలకు రక్తహీనత లేకుండా సంపూర్ణ ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని, రతహీనత నుండి కాపాడుకోవాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. తమ పిల్లలను అంగనవాడి సెంటర్లకు పంపించి పిల్లల మేధావిశక్తి పెరిగే విధంగా తల్లులు తోడ్పడాలని చిన్న వయసు నుంచి విద్యాబుద్ధులు అలవాటే విధంగా అంగన్వాడి టీచర్లు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. బాలింతలకు రతహీనత లేకుండా మంచి రుచికరమైన పోషక హారం తీసుకోవాలని ప్రతిరోజు భోజనంలో మునగాకు పొడిని తప్పనిసరిగా తీసుకోవాలని, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలని తద్వారా గర్భిణీ స్త్రీ కు రక్తహీనత లేకుండా చేస్తుందని అంగనవాడి సెంట్రల్ ద్వారా అందిస్తున్న బాల సంజీవిని కిట్లను మంచి పోసిక విలువల కూడిన కిట్లను అందించడం జరుగుతుందని అన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపిల్లల వైద్యులను సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించాలని గర్భిణీ బాలింతలు వర్షాకాలంలో తల్లులు పిల్లల పట్ల జాగ్రత్తలుతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రతిరోజు కాచి చల్లార్చిన మంచి నీళ్లను త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, సూపర్వైజర్ పార్వతి, గ్రామ సెక్రెటరీ, అంగన్వాడి వర్కర్లు,అంగన్వాడి హెల్పర్లు,కూటమి నాయకులు, గర్భిణీ బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## మిస్సింగ్ యువతి ట్రేస్

### జగ్గంపేట పోలీసుల వేగవంతమైన చర్య




**జగ్గంపేట: విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు, జగ్గంపేట పోలీసులు ఓ మిస్సింగ్ యువతిని కేవలం మూడు గంటల వ్యవధిలోనే ట్రేస్ చేసి, సురక్షితంగా బంధువులకు అప్పగించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.చిల్లంగి గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతి, ఇటీవల జగ్గంపేటలో బంధువుల ఇంటిలో నివసిస్తున్న సమయంలో మిస్సింగ్ అయినట్లు సమాచారం అందింది. ఈ మేరకు జగ్గంపేట ఎస్ఐ రఘునందన్ రావు నేతృత్వంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిరంతర అన్వేషణతో మూడు గంటల్లోనే యువతిని ట్రేస్ చేసి, తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ వేగవంతమైన చర్యకు స్థానిక ప్రజలు పోలీసులను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ ఆపరేషన్‌కు జగ్గంపేట సి .ఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ సమన్వయం అందించారు.

## విద్యార్థినీల రక్షణకు జగ్గంపేట పోలీస్ నిఘా

### డ్రోన్ కెమెరాతో పరిసరాల పర్యవేక్షణ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేటలోని అక్షర జూనియర్, డిగ్రీ కళాశాల పరిసరాల్లో మంగళవారం పోలీసుల ప్రత్యేక నిఘా చేపట్టారు. విద్యార్థినీలు ఎటువంటి ఈవ్ టీజింగ్ లేదా ర్యాగింగ్‌కు గురికాకుండా ఉండేందుకు పోలీసులు డ్రోన్ కెమెరా సహాయంతో పర్యవేక్షణ నిర్వహించారు.విద్యార్థులు కాలేజీలు, స్కూల్‌లు విడిచి వెళ్లే సమయాల్లో పోలీసులు గస్తీ, పెట్రోలింగ్ నిర్వహించారని జగ్గంపేట సి ఐ వై.ఆర్.కే. శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థినీలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.కాలేజీ, స్కూల్ పూర్తయ్యే సమయాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారుఈ చర్యలు విద్యార్థినీ భద్రతే కాకుండా, సామాజిక భద్రత పరిరక్షణలో భాగమని పేర్కొన్నారు

## బండారు పెదకాపు మృతిపట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ సంతాపం...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** రామకృష్ణ విలాస్ అధినేత, మండపేట టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షులు బండారు రామచంద్రరావు మృతి పట్ల రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దకాపు నిబద్ధత కలిగిన వ్యక్తి అన్నారు. 2004, 2009 ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో తనతో పాటు పాల్గొని గెలుపుకు కృషిచేశారన్నారు. 2014 లో వారి ఆరోగ్యం సహకరించకపోయినప్పటికీ మండపేట వచ్చి ఓటు వేశారన్నారు. ఇటువంటి వ్యక్తి మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.




# ఎడిటర్ వాయిస్

## ఆ ఒక్కటీ నేర్చుకుంటే..?

# ఏఐతో నో రిస్క్!

నేటి జాబ్ మార్కెట్లో మెషీన్ లెర్నింగ్, కోడింగ్‌ల హవా నడుస్తోంది. వీటిలో మంచి నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే ఈ ఉద్యోగాలకు కూడా ఏఐ నుంచి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని మీకు తెలుసా? ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రతి రంగంలోనూ టెక్నాలజీ ఆధారంగా సేవలు మొదలైపోయాయి. ఇక, టెక్నాలజీకి కొత్త అప్డేట్‌లా అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) అద్భుతాలు చేస్తోంది. గంటల్లో చేసే పనిని నిమిషాలు, సెకండ్లలో చేస్తూ ఆ పనిచేసే మనుషులకు ముచ్చెమటలు పట్టిస్తోంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ లాంటి రంగాల్లో అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులకు సవాల్ విసురుతోంది. ఇప్పటికే కొన్ని సాంకేతిక, ప్రోగ్రామింగ్ పనుల్లో ఉద్యోగులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారిపోయింది. కానీ ఓ స్కిల్‌ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ఏఐ రీప్లేస్ చేయలేదని అమెరికాకు చెందిన మార్కెటింగ్ ప్రొఫెసర్ స్కాట్ గాల్లోవే చెబుతున్నారు.. న్యూయార్క్ లోని ఓ యూనివర్సిటీలో మార్కెటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న స్కాట్ గాల్లోవే సొంతంగా ఓ కంపెనీని స్థాపించి దానిని విజయవంతంగా నడిపారు. తరువాత దానిని 130 మిలియన్ డాలర్లకు విక్రయించి భారీ లాభాలు ఆర్జించారు. ఆయన నేటి తరం యువతీ యువకుల కోసం కొన్ని కీలక విషయాలు తెలిపారు. ఉద్యోగం కోసం ప్రయత్నించే అభ్యర్థులకు 'స్టోరీ టెల్లింగ్' నైపుణ్యం చాలా కీలకం. ఇది నా అనుభవంతో తెలుసుకున్నాను. పూర్తిగా టెక్నాలజీపైనే ఆధారపడుతున్న ఈ రోజుల్లోనూ, మన మనస్సులో ఉన్నది అత్యంత ప్రభావవంతంగా చెప్పగలగడం చాలా కీలకం. తగిన సమాచారం, చిత్రాలు, ఇన్ఫోగ్రాఫిక్స్‌తో మన ఆలోచనలను వ్యక్తపర్చడం, ఇతరులకు వాటిపై అవగాహన కల్పించడం చాలా అవసరం. వాస్తవం ఏమిటంటే, కమ్యూనికేషన్ మాధ్యమాలు మారవచ్చు. కానీ చెప్పే విధానానికి మాత్రం ఎప్పుడూ ప్రాధాన్యం తగ్గదు. అందుకే ఈ స్టోరీ టెల్లింగ్ అనేది ఎప్పటికీ కాలం చెల్లని ప్రత్యేకమైన నైపుణ్యమని స్కాట్ వివరించారు. నేటి యువత చాట్ జీపీటీ లాంటి ఏఐ టూల్స్‌పై అతిగా ఆధారపడుతున్నారు. కానీ ఇది ప్రయోజనకరమైన అలవాటు కాదు. ఏఐ, కోడింగ్ అవసరమైనప్పటికీ, స్టోరీ టెల్లింగ్ లాంటి విలువైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఒక బ్రాండ్ ప్రతిష్టను పెంచడం లేదా తగ్గించడం అనేది స్టోరీ టెల్లింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. రానున్న రోజుల్లో చాట్ జీపీటీ లాంటి అత్యాధునిక టెక్నాలజీలు సైతం కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. న్యూరల్ నెట్‌వర్క్ వంటి సరికొత్త టెక్నాలజీలు తెరపైకి రావచ్చు, అప్పుడు కోడింగ్‌కు పూర్తిగా ప్రాధాన్యం తగ్గిపోతుంది. కానీ స్టోరీ టెల్లింగ్‌కు ఎప్పుడూ కాలం చెల్లదు.. ఈ కీలక నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. అందుకే.. స్కిల్స్ పెంచుకోవడంపై దృష్టి పెట్టాలి. ఏఐని వాడుకోవాలి కానీ.. దానిపైనే ఆధారపడకూడదు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వృత్తులకు మాత్రం ప్రత్యామ్నాయంగా మారలేకపోతోంది. ఆయా వృత్తుల్లో మానవులదే పై చేయిగా నిలుస్తోంది. సృజనాత్మకత, భావోద్వేగాలకు సంబంధించిన మేధస్సు, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి ముఖ్యమైన పనుల్లో మనుషులను ఏఐ రీప్లేస్ చేయలేదు. అందులోనూ కౌన్సిలింగ్, ట్రస్ట్, ఎమోషనల్ కనెక్షన్‌తో సంబంధం ఉన్న పనులను చేయడం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరం కాదు. ఎందుకంటే చికిత్సకు సంబంధించిన పనులు, కౌన్సిలింగ్, సలహాలు ఇచ్చేందుకు మనసు, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. ఆర్టిస్టుల విషయంలో అంతే.. ఆర్ట్ అనేది పూర్తిగా ఓ మానవ స్పర్శ. దానిని మనుషులు మాత్రమే ఫీల్ అయ్యి వేయగలరు. ఆర్ట్‌లో హ్యూమన్ టచ్ చూపించిన ప్రభావం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చూపించలేదు. అలాగే వ్యూహకర్తలు, విశ్లేషకులు విషయంలోనూ అంతే.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా పాత్ర



తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే. ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హోం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్షి. మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకు రావాలను కుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా (2004–2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009–2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేక పోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేక పోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేక పోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలి లోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధానమంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హోం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి." "నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హోం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్య నాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు. కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మా విశ్వసనీయత కోసం మద్దతు ఇస్తున్నాం. ఏ రాజకీయ పార్టీకైనా, నాయకుడికైనా విశ్వసనీయతే ముఖ్యం. మనం ఏదైనా చెబితే ఎదుటివాళ్లు దానిపై నమ్మకం ఉంచాలి. అందుకే మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హోం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. కానీ, అది ఆమోదం పొందకూడదు. దీనికి కారణం బీజేపీనే అని నిందించాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు.

# అణ్వాయుధాలు విశ్వశాంతికి విఘాతమా?



రెండవ ప్రపంచ యుద్ధం తుది ఘట్టంలో జపాన్‌కు చెందిన పారిశ్రామిక హిరోషిమా నగరంపై 06 ఆగష్టు 1945 ఉదయం వేళల్లో అమెరికా ప్రయోగించిన "లిటిల్ బాయ్" అనబడే అణు బాంబుతో ఒక్క క్షణంలో ఆ నగరం స్మశానాల దిబ్బగా మారిపోయింది. ఈ విస్ఫోటన విధ్వంసంలో దాదాపు 1,40,000 మంది మరణించగా, అనేకులు గాయపడడం లేదా రేడియోధార్మిక రేడియేషన్ ప్రభావంతో కొన్ని దశాబ్దాల పాటు నరకం అనుభవించారు. ఇదే క్రమంలో 09 ఆగష్టు 1945 రోజున నాగసాకి నగరంపై "ఫ్యాట్ మ్యాన్" అనబడే మరో అణ్వాయుధం విసరడంతో కూడా వేల మంది మరణించడం లేదా గాయపడడం జరిగింది. ఈ రెండు అణ్వాయుధాల ప్రయోగంతో బేషరతుగా జపాన్ ఓటమిని అంగీకరించి 2వ ప్రపంచ యుద్ధం ముగింపు అయ్యింది. ఈ రెండు అణు బాంబుల ధాటికి 2.26 లక్షల వరకు జపనీయులు మరణించగా, 90,000 భవనాలు నేల మట్టం కావడం, అపార ఆస్తి నష్టం నమోదు అయ్యింది. ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత విచారక సంఘటనలకు గుర్తుగా ప్రతి ఏట 06 ఆగష్టు రోజున "హిరోషిమా దినం" పాటించడం జరుగుతున్నది. విశ్వ మానవాళి పౌర యుద్ధాల చరిత్రలో తొలిసారి అణ్వాయుధాలు ప్రయోగించడం, దాని తీవ్ర ప్రభావం ప్రపంచ ప్రజలకు అవగతం కావడం జరిగింది. "మాన్‌హట్టన్ ప్రాజెక్టు"లో భాగంగా వాడిన 'లిటిల్ బాయ్' అనబడే యురేనియం గన్–టైప్ అణుబాంబును 06 ఆగష్టు 1945న హిరోషిమాపై వేయడంతో 20,000లకు పైగా సైనికులు, 1,26,000లకు పైగా సాధారణ పౌరులు మరణించారు. బాంబు పేలిన పలు మాసాల తర్వాత అనేక జపనీయులు మరణించడం, లేదా రేడియోధార్మిక విస్ఫోటన వికిరణాలు సోకడంతో పాటు కాలిన బొబ్బలతో అసంఖ్యాకులు దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడడం లేదా తుది శ్వాస విడవడం జరిగింది. 09 ఆగష్టు 1945న నాగసాకిపై వేసిన 'ఫ్యాట్ మ్యాన్' అనబడే మరో బాంబుతో 80,000 లకు పైగా ప్రజలు మరణించడం, అనేకులు దీర్ఘకాలిక రోగాలతో సతమతం కావడం కొనసాగింది. హిరోషిమా అణు బాంబు విస్ఫోటనంతో 90 శాతం వరకు నగరం తుడిచిపెట్టుకుపోవడం, మాసాల పాటు రేడియేషన్ ప్రభావం లేదా గాయాలతో అనేకులు మరణించడం/రోగాల బారిన పడడం ఒక చీకటి ఘట్టంగా నిలిచి పోయింది. అణు బాంబు విస్ఫోటనంతో థైరాయిడ్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ లాంటి పలు రకాల ఇతర క్యాన్సర్‌లు సోకడం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావడం ఓ చీకటి అధ్యాయంగా నిలుస్తున్నది. గర్భిణి స్త్రీలకు, కడుపులో బిడ్డకు ప్రాణాపాయం కూడా జరుగుతుంది. రేడియేషన్ ప్రభావంతో పిల్లలకు అంగవైకల్యం వంటివి జరగడం కడు విచారకరం. బాంబు పడిన ప్రదేశానికి వందల కిమీ దూరం వరకు గాలి ద్వారా వ్యాపించే విషపూరిత పదార్థాలు చేరడం, నీరు కలుషితం కావడం, ఆహారం విషతుల్యా కావడం, జలచరాలు, పంటలు, భూచరాల శరీరంలోకి కలుషిత పదార్థాలు చేరడం జరిగింది. ప్రపంచ మానవాళి వినాశనానికి కారణంగా నిలుస్తున్న అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల వినియోగాన్ని విధిగా నిషేధించడం జరగాలి. అణుశక్తి అపారం. అణుశక్తిని మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి సులభంగా వాడవచ్చు. అణు శక్తిని విద్యుత్తుగా వినియోగించుకోవడం ఓ మంచి మార్గం అని, ఇలాంటి అణు శక్తి మార్పు మానవాళికి వరంగా మారుతుందని మరువరాదు. అణు శక్తిని వినాశనానికి వాడడం వల్ల మానవాళి ఉనికి ప్రమాదంలో పడుతుందని, ఇలాంటి విధ్వంసకర అణు శక్తి శాపంగా మారుతుందని తెలుసుకోవాలి. నేటి ఆధునిక ప్రపంచంలో దాదాపు 12,000 అణ్వాయుధాలు ఉన్నాయని, ఇవి మానవాళి మనుగడకు ప్రశ్నార్థకంగా మారవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అణు నిరాయుధీకరణ, రసాయన ఆయుధాల నిషేధం నేడు తక్షణమే జరగాలి. అణ్వాయుధాలు లేని శాంతియుత ప్రపంచమే మానవాళికి శ్రేయస్సు అని తెలుసుకోవాలి.

# మాదక ద్రవ్యాల మత్తు,జీవితాన్ని చిత్తు చేస్తుంది

**పసలపూడి జడ్పీ హైస్కూల్లో "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమం**

**మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, శక్తి యాప్ అంశాలపై అవగాహన**

**సోదరిగా భావించి మహిళా పోలీస్ తో మీ సమస్యలు చెప్పండి**

**విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎస్సై సురేష్ బాబు**







**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన భారతదేశ విలువైన ముఖ్య సంపద యువత అని, విద్యార్థి దశ నుండి ఉన్నత విలువలు కలిగి. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, దేశ ప్రగతిలో తమ వంతు పాత్ర ఉండేలా ఎదగాలని విద్యార్థులకు రాయవరం ఎస్సై సురేష్ బాబు సూచించారు. రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సక్రమంగా సాగే జీవితాన్ని చిత్తుగా మార్చి దుర్భర పరిస్థితులకు చేరుస్తాయని పలు ఉదాహరణలను విద్యార్థులకు వివరించారు. మత్తు నిచ్చే మాదకద్రవ్యాల విషయంలో జాగ్రత్త ముఖ్యమని, వీటికి అలవాటు పడిన యువకులు, క్షణకాల మత్తులో ఆకృత్యాలకు పాల్పడి, జీవితం కాలం జైలు గోడల మధ్య బాధపడుతున్నారని వివరించారు. విద్యార్థి దశలో ప్రాముఖ్యం గా సినిమాల వంటి ప్రభావంతో విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్నా రని, ఈ విధమైన సంస్కృతి వలన తమ తోటి విద్యార్థులకు ఇబ్బంది కలిగించిన వారవుతారని, ఎదుటి వారిని హేళన చేస్తూ, హింసించడం నేరం కనుక అట్టి చర్యలకు విద్యార్థులు పాల్పడ కూడదని, స్నేహభావం తో మెలగాలని నేర్పించారు. ఆన్లైన్ మోసాలకు తావివ్వకుండా జాగ్రత్త పడుతూ, సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు. విద్యార్థినిలు ప్రతి ఒక్కరు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, వెంటనే మీ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేసారు. ముఖ్యంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి పసలపూడి గ్రామ మహిళా పోలీస్ స్కూల్ కి వస్తారని, ఆ సమయంలో మీకు ఎదురైన ప్రతి సమస్యలను సోదరి గా భావించి, ఆమెకు తెలిపాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ మాధవరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ విజయ్, పాఠశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలపై విద్యుత్ చార్జీల నిలువు దోపిడి ఆపాలి

**ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి**

**సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐకెఎంఎస్ ప్రజా సంఘాల ప్రజా వేదిక ఆధ్వర్యంలో ధర్నా**




**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం,పీడీఎస్యూను రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ తదితరులు మాట్లాడుతూ బలవంతంగా బిగిస్తున్న స్మార్ట్ మీటర్ల తక్షణమే నిలుపుదల చేయాలని, ట్రూ-ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ భారాలను ప్రజలపై మోపొద్దని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ప్రజా వేదిక రాష్ట్రవ్యాప్తంగా నేడు పిలుపునిచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచి పేద,సామాన్య,మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందన్నారు.మేకలు తిన్నవాడు పోయి,గొర్రెల తిన్నవాడు వచ్చినట్లు జగన్ పోయి, చంద్రబాబు వచ్చి కరెంట్ చార్జీలు పెంచి ప్రజలను వెన్నుపోటు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు.స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు పునుకుంటున్నాయని, అదానీ కంపెనీ రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త మీటర్లు బిగిస్తోందని చెప్పారు.ఇది కేవలం మీటర్ల మార్పు కాదని, విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కుట్రలో భాగమే అన్నారు.సెల్ ఫోన్ తరహాలో ఇక ముందుగానే డబ్బు చెల్లించి కరెంట్ కూడా రీచార్జీ చేసుకోవాలని అన్నారు.గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేసిందని, టీడీపీ%-%బీజేపీ%-%జనసేన కూటమి ప్రభుత్వం మేము వస్తే ఇక బాధ ఉండదని చెప్పి అధికారంలోకి వచ్చిందని,కానీ ఇప్పుడు అదే దారిలో నడుస్తోందని విమర్శించారు. గతంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన నాయకులే ఇప్పుడు వాటిని అమలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కరెంట్ బిల్లులు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారని,ఐదేళ్ల నాటి బిల్లులకు లోటు వచ్చిందనే పేరుతో ట్రూ-ఆఫ్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, అదనపు ఛార్జీల పేరుతో ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారని అన్నారు.2022-23, 2023-24 సంవత్సరాల్లో వాడిన కరెంటుకు బిల్లులు కట్టినప్పటికీ మళ్లీ రూ.15,485 కోట్ల సర్దుబాటు ఛార్జీలు, 2014-19 కాలానికి ట్రూ-ఆఫ్ ఛార్జీల పేరుతో మరో రూ.3,000 కోట్లను గత 36 నెలలుగా వసూలు చేస్తున్నారని వెల్లడించారు.దోపిడీ పాలకులు,దోపిడీ పెట్టుబడిదార్లు ఒకటై విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ లాభాల కోసం మలచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నారని విమర్శిం చారు. ఆదాయాలు పెరగక ప్రజలు కరెంట్ బిల్లులు కట్టలేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,చిన్న, మధ్య తరగతి వ్యాపారులు, పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు.రామచంద్రపురం సీపీఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్డి రాము మాట్లాడుతూ ప్రజలు స్మార్ట్ మీటర్ల మీద అవగాహన పెంపొందించుకుని చైతన్యంతో వ్యతిరేకిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు వి.భీమా శంకరం,ఏ.కృష్ణ, సీఐటీయూ నాయకులు సత్తిబాబు, నాగరాజు, వెంకటరావు,ఆదిలక్ష్మి, ఏఐటీయూసీ నాయకులు జి.రాజు, బి. సత్యనారాయణ,ఏ. మాచవరం, మీసాల గోపి, ఎన్.వి.వి. సత్యనారాయణ,మహిళా సమాఖ్య నాయకురాళ్లు ఎస్.శారదాదేవి,వై. నాగమణి, ప్రజానాట్యమండలి నాయకులు ఎం. ప్రేమానందం,వి. రాంబాబు,కె.చంద్ర రావు, రాజా రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ గా బైరిశెట్టి రాంబాబు నియామకం



ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్):- మండల కేంద్రమైన ఆలమూరు నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ గా జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఆలమూరుకు చెందిన బైరిశెట్టి రాంబాబు నియమితులయ్యారు. సభ్యులుగా అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణమూర్తి, కట్టా శ్రీనివాస్, ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, సబ్బవరపు రామాయమ్మ, బొబ్బా రాంబాబు, కొప్పడి జయబాబు, దారా దుర్గాభవానిలు నియమితులయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆలయ అర్చకులు ఖండవల్లి సత్య ప్రభాకరాచార్యులు వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ గా తనకు అవకాశం కల్పించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ లకు బైరిశెట్టి రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రామచంద్రపురం లో ఘనంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే..

**ఏపియూడబుల్యూజె ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు**




**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఏపియూడబుల్యూజె డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ముందుగా రామచంద్రపురం ఆర్డీ ఓ కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలో ని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీ ఓ కార్యాలయం ఎదుట కొద్ది సేపు ధర్నా చేశారు. అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలి,కొత్త అక్రిడే షన్ లు వెంటనే మంజూరు చేయాలి, జర్నలిస్టులు అందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలి,విశ్రాంతి జర్నలిస్టులకు ఇతర రాష్ట్రలు ఇచ్చే విధంగా జర్నలిస్ట్ పింఛన్ పథకాన్ని అమలు చేయాలి,వర్కింగ్ జర్నలిస్ట్ లకు ప్రమాద భీమా పథకం అమలు చేయాలి,జర్నలిస్ట్ ల హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చి దిద్ది అమలు చేయాలి,రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రి డేషన్ కమిటీ లలో జర్నలిస్ట్ ల యూనియన్ లకు ప్రాతినిధ్యం కల్పించాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అనంతరం డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ దేవరకొండ అఖిల కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపియూడబుల్యూజె డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి, రామచంద్రపురం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాటే భీమ శంకరం,జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి ప్రసాద్,జిల్లా సంయుక్త కార్యదర్శి కుడు పూడి రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు గంపల పృథ్వి రాజ్,రామచంద్రపురం నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు కె.కనక రత్నం, రామచంద్రపురం నియోజకవర్గ ప్రెస్ క్లబ్ కార్యదర్శి నరాల రాధాకృష్ణ, రామచంద్రపురం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సి హెచ్ దేవానందం, ఏపిఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుబ్బల రాంబాబు,సీనియర్ పాత్రికేయులు బి. ప్రభాకర్, చెల్లుబోయిన శ్రీనివాస్,రాయుడు, సాయిరామ్,దేవు మహేశ్వరరావు బాషా,అంజి,శ్రీను, ఏడుకొండలు వెంకట రమణ,రాము లతో పాటు నియోజకవర్గం లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేత






**విశ్వం వాయిస్ న్యూస్ -కాజులూరు** కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రజలపై భారాలు వేస్తూ స్మార్ట్ మీటర్ల పేరుతో ఆదాని కంపెనీకి లాభం చేకూర్చేందుకు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను వ్యాపార సంస్థలు మరియు సామాన్య ప్రజానికం వ్యతిరేకించాలని కోరుతూ కాజులూరు మండలం ఆర్యవటం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ఎదురుగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదాని కంపెనీకి లాభం చేకూర్చేందుకు ఈ స్మార్ట్ మీటర్ల ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇవే స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నిస్తే ప్రజలు వ్యతిరేకించారని, ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి పార్టీలు కూడా ఈ స్మార్ట్ మీటర్లను ఆనాడు వ్యతిరేకించి, ఇప్పుడు అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్ల విధానానికి మద్దతుపలికారని మండిపడ్డారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల సామాన్య ప్రజలపై భారం పడుతుందని రాజబాబు పేర్కొన్నారు. ఈ స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తే, స్మార్ట్ మీటర్ ఖరీదు దశలవారీగా వినియోగదారుడు భరించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రజలు, వ్యాపార వర్గాలవారు అందరూ వ్యతిరేకించి బిగించిన స్మార్ట్ మీటర్లు వెంటనే వెనక్కి రిటర్న్ చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కోనసీమ బిసి సంఘం సమన్వయకర్త కడలి రాంపండు, మాజీ సర్పంచ్ పోతురాజు బాబురావు, వైసీపీ బీసీ సెల్ నాయకులు పితాని సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపిటీ సి దంగేటి వెంకన్న, గురజాపు సత్యనారాయణ, వనుం వీర వెంకట సత్యనారాయణ, పాలిక వీరబాబు, ముస్లిం మైనారిటీ నాయకులు షాజహాన్, కురుపూడి భూచక్రం, తదితరులు పాల్గొన్నారు.

## పాపం... లారీని తప్పించబోయి బోల్తా పడ్డారు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూ :** కాకినాడ నుంచి మోటార్ సైకిలుపై గిడజాం వెళ్తూన్న ఇద్దరు యువకులు ఓ లారీని తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడ్డారు. చిన్న చిన్న గాయాలు అయ్యాయి. వీరిని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్సులో తరలించారు. వీరు అక్కడ వైద్య చికిత్సను పొందుతున్నారు. రౌతులపూడి మండలం గిడజాంకు చెందిన టి.ప్రవీణ్ (26), జె.విజయ్ (25) ఇద్దరూ ఏపి 39 ఎంయు 1542 ద్విచక్ర యంత్ర వాహనంపై కాకినాడ నుంచి గిడజాంకు మంగళవారం బయలు దేరి వస్తున్నారు. టి.ప్రవీణ్ వాహనాన్ని నడుపు తుండగా విజయ్ వెనుక కూర్చుని ఉన్నాడు. వీరు ఇద్దరూ గొల్లప్రోలు మండలం చేబ్రోలు సత్తెమ్మ తల్లి గుడి దాటిన తర్వాత ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా ఒక లారీని తప్పించబోయి ఇద్దరూ తమకు తాము బోల్తా కొట్టి రోడ్డుపై పడిపోయినారు. దీంతో వాహనాన్ని నడుపుతున్న ప్రవీణ్ కాలుకు గాయం అయింది. వెనుక కూర్చున్న ఆసామి విజయ్ కు రాపుడు గాయాలు అయ్యాయి. వీరు ఇద్దరినీ హైవే అంబులెన్స్ పై పిఠాపురం గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు. గొల్లప్రోలు ఎస్సై కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి సేవకులుగా పనిచేయాలి

**హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి సేవకులుగా పనిచేయాలని, ఆలయాలకు ధర్మకర్తలుగా నియామకం కావడం దైవ అనుగ్రహమని ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి , హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం అన్నారు. రామచంద్రపురం మండలం నరసాపురపుపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ భవానీ శంకర స్వామి ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో జరిగే కార్యక్రమాల్లో ధర్మకర్తలు సేవలు అందించాలన్నారు. భక్తులు,అధికారుల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేయాలన్నారు.ఆలయ అభివృద్ధికి మంత్రి సుభాష్ పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఆలయ ధర్మకర్త ల మండలి చైర్మన్ టేకుమూడి వెంకట రమణ,ధర్మకర్తలను వాసంశెట్టి సత్యం దుశ్శాలువాలతో సత్కరించారు.అంతకు ముందు భవానీ శంకర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముందు ధర్మకర్తల మండలి సభ్యులతో కార్యనిర్వహణాధికారి ఎస్.సత్యనారాయణ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం టేకుమూడి వెంకట రమణను ధర్మకర్తల మండలి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చాట్రాది వీరలక్ష్మి, నీటివినియోగదారుల సంఘం అధ్యక్షుడు మీనవిల్లి దొరబాబు, టిడిపి నాయకులు చంద్రు సూరిబాబు,వేములూరి సూర్య ప్రకాష్,కడియాల కృష్ణమూర్తి,రెడ్డి వీరబాబు, మేడీశెట్టి భద్రం,వాసంశెట్టి తాతారావు,రెడ్డి ఏడుకొండలు,ఎంపిటిసి పి. ్ఞనలక్ష్మి,గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,ఆలయ కార్యనిర్వహణాధికారి వి.శ్రీనివాస్,అర్చకులు మద్దిరాల శ్రీనివాస దత్తు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే ఇక తప్పవు జరిమానాలు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు హెచ్చరించారు. మండపేట మున్సిపల్ పరిదిలో గల అన్ని వార్డులలోనూ సింగిల్ యూస్ ప్లాస్టిక్, 75 మైక్రన్ కన్నా తక్కువ మందం గల ప్లాస్టిక్ క్యారి బ్యాగ్స్ వినియోగంపై, కె.పి రోడ్ లో పలు కిరాణా షాప్ లు, ఫ్యాన్సీ షాపులు అన్ని రెస్టారెంట్స్,బేకరీలు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా 15 కేజిల సింగిల్ యూస్ ప్లాస్టిక్,10 కేజిలు ప్లాస్టిక్ క్యారిబ్యాగ్స్ ప్లాస్టిక్ గ్లాసెస్ ను పట్టుకుని సీజ్ చేశారు.బేకరీలు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల లో పాడైపోయిన కోడి గుడ్లను గుర్తించి పారవేసారు. మొత్తం 35 షాప్లకు 9 షాప్ లలో సింగిల్ యూస్ ప్లాస్టిక్, ప్లాస్టిక్ క్యారి బ్యాగ్స్ ను గుర్తించారు. ఈ దాడుల్లో మొత్తం రూ 4,600 లు జరిమానా విధించారు. ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు,శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు,మేస్త్రీ లు, సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

బుధవారం 6 ఆగస్టు 2025
www.viswamvoice.com





# మాచవరం లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు

**బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి యొక్క ముర్రుపాలు అమృతం లాంటివి**
**తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరే ఇతర పాలల్లో వుండవు**
**ఐసిడిఎస్ సూపర్వైజర్ విష్ణుకుమారి**






**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, మాచవరం సెక్టార్, సోమేశ్వరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ విష్ణుకుమారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత అంగన్వాడీ పిల్లల తల్లులకు, కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యతను, వాటి లాభాలను విష్ణుకుమారి వివరించారు. తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె చెప్పారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించ కూడదని సూపర్వైజర్ తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లి యొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని, ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయని, తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని, ముఖ్యంగా బిడ్డకు పాలివ్వడం వలన మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భసంచి వ్యాధులు వచ్చే అవకాశం తగ్గుతుందని, అలాగే వేడివేడి పాలను ప్లాస్టిక్ సీసాలో వేసి నవజాత శిశువుకు పట్టడం వలన పిల్లలు భవిష్యత్తులో క్యాన్సర్ వంటి రోగాల బారిన పడతారని హెచ్చరించారు, అన్ని విధాలుగా మేలు చేసే తల్లిపాలు బిడ్డకు హక్కు అని రోగాలను దరిచేరనివ్వ ని తొలి టీకా అని , బిడ్డ జీవితానికి రక్షణ కవచం కనుక పిల్లల ఆరోగ్య భవిష్యత్తుకు బలమైన పునాది గా మారతాయని సూచించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామంలోని పలు గృహాలను సందర్శించి, వారి కి తల్లి పాలు ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం రిగింది.

## వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కేది అప్పుడే?

మొదటి వందే భారత్ స్లీపర్ రైలు ఏ మార్గాల్లో నడుస్తుందో రైల్వేలు ఇంకా స్పష్టం చేయలేదు. రైల్వే బోర్డు త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుంది. సుదూర ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో ఈ రైలు నడుస్తుందని భావిస్తున్నారు. భారతీయ రైల్వేలు త్వరలో తన సెమీ హై-స్పీడ్ రైళ్ల నెట్‌వర్క్‌కు కొత్త పేరును జోడించబోతున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఉన్న అపారమైన ప్రజాదరణ దృష్ట్యా, రైల్వేలు ఇప్పుడు వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించాలని నిర్ణయించాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ రైలు సెప్టెంబర్ 2025 నుండి నడపడం ప్రారంభిస్తామని ప్రకటించారు. సుదూర ప్రయాణాల సమయంలో వందే భారత్‌లో సౌకర్యవంతమైన స్లీపర్ కోచ్ సౌకర్యాన్ని కోరుకునే ప్రయాణికులకు ఈ వార్త ప్రత్యేకమైనది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దాని వేగం, ఆధునిక సౌకర్యాలకు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పటివరకు ఇది చైర్ కార్ (సిట్టింగ్ సీట్) రైలుగా మాత్రమే నడుస్తోంది. సుదూర ప్రయాణాలలో కూర్చున్నప్పుడు ప్రయాణికులు ప్రయాణించడంలో అసౌకర్యాన్ని ఎదుర్కొనేవారు, అలాగే రాత్రిపూట ఈ సమస్య మరింత పెరిగేది. ఈ లోపాన్ని అధిగమించడానికి రైల్వేలు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సన్నాహాలు ప్రారంభించాయి. ఈ రైలు వచ్చే నెల అంటే సెప్టెంబర్ 2025 నుండి ట్రాక్‌పై ఎక్కనుందని రైల్వే మంత్రి స్పష్టం చేశారు. ఈ రైలు ట్రయల్ రన్ కూడా పూర్తయింది. ఇప్పుడు కొన్ని తుది సాంకేతిక పరీక్షలు, కమీషనింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**ఏపియు డబ్ల్యూ జె ఆద్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం....**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్ లు అందరికీ వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్( ఐ జె యు) జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ హుస్సేన్, రామచంద్రపురం డివిజన్ ఏ పి యు డబ్ల్యూ జె అధ్యక్షులు టపా రామకృష్ణ లు పేర్కొన్నారు. ఏ పి యు డబ్ల్యూ జె రాష్ట్ర శాఖ, డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు మండపేట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తేజేశ్వరరావుకు యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. తొలుత తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. సమస్య లు పరిష్కారం కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కె అప్పారావు,జిల్లా సంయుక్త కార్యదర్శి ఉండమట్ల దుర్గా ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిల్లె లక్ష్మీ నారాయణ, డి పాపా రావు లు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్ట్ లకు తక్షణమే ప్రభుత్వం అక్రిడిషన్ ఇవ్వాలన్నారు. ఆరోగ్య, ప్రమాద బీమా పాలసీ పూర్తి గా ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.జర్నలిస్ట్ లు అందరికీ ప్రభుత్వ పించన్లు నెల కు రూ 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణ కు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి యు డబ్ల్యూ జె సీనియర్ నాయకులు యార్లగడ్డ ప్రసాద్, జి గోపి, ఏం ధనరాజ్, నల్లా వెంకట్రావు, పి వీర్రాజు, ఏం వినోద్ కుమార్, పి సి సత్యనారాయణ, మూడు మండల నుండి జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ ఆధ్వర్యంలో తోటకు సత్కారం



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్** వైసిపి పార్టీ సంస్థాగత పదవుల్లో శెట్టిబలిజ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పెద్ద పీట వేస్తున్నారని సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్ అన్నారు.మండపేట విజయలక్ష్మినగర్ లోని వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సబార్డినేట్ కమిటీ చైర్మన్,వైసిపి పిఏసి కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను శెట్టిబలిజ సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.శెట్టిబలిజ సామాజికవర్గం నుంచి పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులుగా 29వ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాసు, రాష్ట్ర వైసీపీ బిసి సెల్ కమిటీ కార్యదర్శి యాండ్ర ప్రభాకరరావు, జిల్లా వైసిపి పార్టీ కార్యదర్శి టేకుమూడి శ్రీను, మున్సిపల్ శాఖ వైసిపి నియోజకవర్గ అధ్యక్షురాలిగా 27వ వార్డు కౌన్సిలర్ నీలం దుర్గలను నియమించినందుకు ఆయన ను సత్కరించారు.ఈ సందర్భంగా సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్ మాట్లాడుతూ పట్టణంలో, నియోజకవర్గంలోనూ, జిల్లా స్థాయిలోని, రాష్ట్ర స్థాయిలోనూ కీలకమైన పదవులలో తమ శెట్టిబలిజ సామాజిక వర్గాన్నీ గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయేకాలంలో వైసిపి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు,శెట్టిబలిజ సంఘం గౌరవ అధ్యక్షులు పంపన శ్రీనివాస్, నియోజకవర్గ వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు పాలిక శ్రీను, సంఘ వైస్ ప్రెసిడెంట్ పెంకే వెంకట్రావు,రాయవరం మండలం వైసిపి యువజన విభాగ అధ్యక్షులు పాలిక గోవింద్, సంఘ నాయకులు కుక్కల తిరుమల రావు, గుత్తుల లోవరాజు, చొల్లంగి దుర్గాప్రసాద్, పిల్లి శ్రీను, తుట్ట సతీష్, ఇళ్లా నరసింహమూర్తి, కుక్కల శ్రీనివాస్, పిల్లి రాజు, యన మదల రామ్మోహన్రావు, అనసూరి మురళి పాల్గొన్నారు.

## మాజి ఎంపిపి వినకోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తోట కు అభినందనలు



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం మండలం మాజి ఎంపిపి వినకోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ తోట అభిమానులుతో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజి ఎంపిపి వినకోటి శ్రీనివాస్ మాట్లాడుతూ సభార్డినేట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.తోట ను కలిసి అభినందనలు తెలిపాడానికి తన స్వగ్రామం అయిన వెల్లంపాలెంలో నియోజకవర్గ తోట అభిమానులుతో కలిసి అభినందనలు తెలిపామని తెలిపారు.ఈ సందర్భంగా తోట కాసేపు అభిమానులుతో సరదాగా ముచటించారు, అనంతరం నియోజకవర్గంలో అనేక విష్యాలు అభిమానులుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు తోట అభిమానులు పాలుగోన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


**శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు హామీ**



**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు హామీ ఇచ్చారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన ప్రజా వినతులు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం టి. నాయుడు పాలెం గ్రామానికి చెందిన రాజు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..గుండుపాడు రెవెన్యూ పరిధిలోగల దోర చెరువుఆక్రమణకు గురైందని ఫిర్యాదు చేశారు. అధికారులు చర్యలు తీసుకొని ఆక్రమణ దారుల నుండి చెరువును రక్షించాలని వినతి చేశారు . అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగికి చెందిన గొల్లపూడి పెద్ది రాజు వినతి చేస్తూ జిల్లా పరిషత్ హైస్కూల్ లో గత ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు పనులు మధ్యలో నిలిచిపోవడంతో స్కూల్ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు సమస్య లేకుండా చూడాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం కేతనకొండకు చెందిన పత్రి వెంకటనర్సమ్మ తన తల్లి పేరున ఉన్న భూమిని కొమ్మారి శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆక్రమించుకొని తమపై దౌర్జన్యం చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. తనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మిక్కిలినేని వెంకటేశ్వర రావు గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ...గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో తనకు తన తాతగారు ఇచ్చిన భూమిని తన తమ్ముడి పేరుతో ఎక్కితే అతను తన కూతురికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడని, ఈ అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే బాధితుల సమస్యలను చాలా వరకు పరిష్కరించామని చెప్పారు. మిగిలిన సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దృష్టిలోకి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.గత వైసిపి ప్రభుత్వం చేసిన దారుణాలను బాధితులు ప్రజా వేదికలో విన్నవిస్తున్నారని , వాటి పరిష్కారానికి తెదేపా సమర్థ వంతంగా పనిచేస్తుందని పునరుద్ఘాటించారు. వైకాపా ప్రభుత్వంలో నష్ట పోయిన బాధితులు తమ సమస్యల్ని గ్రీవియెన్స్ లో వినతి చేస్తున్నారని, ఈ సంవత్సరం చాలా సమస్యలపై వినతులు వచ్చాయని, చాలా వరకు సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు.భూములు పోగొట్టుకున్న వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా తెలుగు దేశం పార్టీ కృషి చేస్తోందని స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కారం కావడంతో సీఎం చంద్రబాబు, లోకేష్ కు వారు కృతజ్ఞతలు చెపుతున్న తీరు చూస్తే తెదేపా కు బాధితుల పట్ల ఉన్న చిత్తశుద్ధి, అంకిత భావం స్పష్టమవుతోందని చెప్పారు.

## నిస్వార్థ సేవకు నిండైన గౌరవం

**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:**



సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజుకు విశ్వజనని ఫౌండేషన్ “విశ్వజనని సేవారత్న మరియు స్పెషల్ జ్యూరీ అవార్డు”ను ప్రకటించడం పట్ల పలువురు అభినందనలు తెలియ చేసారు.గోపాలపురం శాసన సభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సుంకవల్లి సత్తిరాజు వివిధ రంగాల్లో చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఈ అవార్డు సత్తిరాజుకు లభించడం హర్షదాయకమని పేర్కొన్నారు. తన మోటివేషన్ తో ఎంతో మంది పాఠశాల,కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల పట్ల అవగాహన కలిగిస్తూ,వారిలో ఉత్తేజం నింపడమే కాకుండా విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలను, వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహించి నగదు బహుమతులను, పుస్తకాలను, ఖరీదైన నిఘంటువులను బహూకరించడం ద్వారా వారిలో ప్రతిభను వెలికి తీయడానికి విశేష కృషి చేసారు.నిజజీవితంలో మితభాషిగా పేరొందినా, సభా వేదికలపై తన వాగ్ధాటితో ఎంతగానో అలరించడం వలన సమాజంలో ఆయనకు ఒక విశిష్టమైన స్థానం,గుర్తింపు లభించింది. ప్రకృతి ప్రేమికుడిగా,పర్యావరణ సంరక్షణకు కృషి చేయడం, అసహాయులకు,అనాథలకు, వృద్ధాశ్రమాలకు సాయం చేయడం ద్వారా తన దాతృత్వాన్ని ప్రదర్శించారు. ప్రతిఫలాపేక్ష ఆశించకుండా, తన దైన శైలిలో అనేక పత్రికలకు వేలాది వ్యాసాలు, వందలాది కవితలను వ్రాసి పాఠకులను అలరించారు. అన్ని విషయాల్లో తనదైన విలక్షణమైన శైలితో ఆల్ రౌండర్ గా పేరుగాంచారు.ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో ఈ అవార్డును సుంకవల్లి సత్తిరాజు కు ప్రధానం చేయడం జరుగుతుందని విశ్వజనని ఫౌండేషన్ నిర్వాహకులు తెలియ చేసారు.

## దామనపల్లి కళాశాలకు లెక్చరర్స్‌ను నియమించాలి.

**- ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్.**



**దేవీ పట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండల పరిధిలోని దామన పల్లి (ముసుళ్ళ కుంట) ఆశ్రమ జూనియర్ కళాశాలలో తక్షణమే లెక్చరర్స్ ను నియమించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కంగల శ్రీనివాసు మాట్లాడుతూ దామన పల్లి ఆశ్రమ జూనియర్ కళాశాల బాలికలులో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మొత్తం 62 మంది ఎంపీసీ,బైపిసి చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి రెండు నెలలు కావస్తున్నా నేటికీ లెక్చరర్స్ ను నియమించలేద న్నారు.జూనియర్ కళాశాలలో కష్టతరమైన గ్రూప్‌లలో ఎంపీసీ,బై,పి,సి చదువుతున్న విద్యార్థులకు లెక్షరర్స్ నియమించకపోవడంతో విద్యార్థినుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రంపచోడవరం ఐటీడీఏ పీవో వారు,జిల్లా కలెక్టర్ వారు తక్షణమే స్పందించి ఆశ్రమ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ ను నియమించి విద్యార్థినులు భవిష్యత్ ను కాపాడాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు తెల్లం శేఖర్,యలగాడ నాగేశ్వరావు, పొడియం పండు దొర,డి.కనక దుర్గ,తుర్రం జగదీష్ దొర పాల్గొన్నారు.

# దాతలు పేదలను ఆదుకునేందుకు మందుకు రావాలి

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజ సేవ చేసేందుకు బాధ్యత కలిగిన పౌరులంతా ముందుకు రావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక తిలక్ రోడ్డులోని నగర తెలుగుదేశం పార్టీ అలాగే తన కార్యాలయం వద్ద తన భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ప్రతిభ కలిగిన పలువురు విద్యార్థులకు ఫీజు నిమిత్తం, పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం, ఒక ఏడాదిన్నర వయస్సు కలిగిన బాలుడికి మూడు నెలలకు సరిపడే మందులను అందచేశారు. అలాగే ఆర్ఎస్ న్యూరో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారు అందించిన రెండు ట్రై సైకిళ్లను దివ్యాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరంలో అనేక మంది సంపన్నులు ఉన్నారని, వారంతా పేదలను ఆదుకునేందుకు మందుకు రావాలని కోరారు. వారంతా ముందుకు వస్తే నగరంలో కొన్ని సమస్యలు తగ్గుతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పి%-%4 ద్వారా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు సంకల్పించారని, దాని కోసం మార్గదర్శకులను ఎంపిక చేసి ఆ పేద కుటుంబాలను ఆదుకోవాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. పి%-%4 ద్వారా నగరంలోని పలు బంగారు కుటుంబాలను తాను కూడా దత్తత తీసుకోనున్నట్టు తెలిపారు. నిరాదరణకు గురైన వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సామాజిక సేవలో తరిస్తున్న ఆర్ఎస్ న్యూరో మల్టీ స్పెషాలిటీ నిర్వాహకులు వైద్యులు కాపు, స్వాతిలను అభినందించారు. వారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. వైద్యురాలు స్వాతి మాట్లాడుతూ తమ ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అటవీ ప్రాంతంలోని గిరిజన ప్రాంతాల్లోనే తాము ఎక్కువగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ, ఆర్థికంగా వెనుకబడిన పేదలను ఆదుకోవడం జరుగుతోందన్నారు. నిత్యం తాము నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రాజమహేంద్రవరం నగరంలో కూడా పేదలకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలు పేద ప్రజల కోసం భవిష్యత్తులో కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, దొండపాటి సత్యంబాబు, మజ్జి రాంబాబు, రెడ్డి మణేశ్వరరావు, వై శ్రీను, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, కడలి రామకృష్ణ, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి, కోసూరి చండీప్రియ, మరుకుర్తి రవి యాదవ్, కరగాని వేణు, దుత్తరపు గంగాధర్, కానేటి ప్రభుదాసు, కానేటి కృపామణి, అజ్జరపు రమేష్, నిమిష కవి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునఃప్రారంభించాలి

**కార్మిక సంఘం అధ్యక్షుడు బలగం వీరభద్రరావు**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండల కేంద్రం స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నందు సీతానగరం మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు బలగం వీరభద్రరావు ఎలక్ట్రికల్ ప్రెసిడెంట్ శివ నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికుల మండల అధ్యక్షుడు బలగం వీరభద్ర రావు మాట్లాడుతూభవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 ను అమలు చేయడంలో గత వైసిపి ప్రభుత్వం మాకు తీవ్ర అన్యాయం చేసిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు వెంటనే పునః ప్రారంభిస్తామని భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా నేటికీ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడం లేదని ఆరోపించారు. నేడు భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వాలు గాలికి వదిలేయడమే ఇందుకు కారణమని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఉపాధి నియంత్రణ సేవల చట్టం 1996 సెక్షన్ 12 నిబంధనల ప్రకారం మాకు అన్యాయమే జరిగిందని అన్నారు. కార్మికులు బాగుంటేనే రాష్ట్ర ప్రభుత్వాలు బాగుంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వం బాగుపడినట్లు చరిత్రలోనే లేదని అన్నారు. నిర్మాణ కార్మికుల సమస్యలపై రాబోయే అసెంబ్లీలో చర్చించాలని నేటి కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామని



అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులు జైల్లోకి వెళ్లిన సందర్భాలు ఉన్నాయని సియం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ ఇప్పటికైనా స్పందించి నిర్మాణ కార్మికులకు న్యాయం చేసే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నానని అన్నారు. మండలంలో ఇటీవల కాలంలో అల్లం సత్తిబాబు పెయింటింగ్ చేయుచుండగా ప్రమాదవశాత్తు బిల్డింగ్ నుంచి జారిపడటం జరిగిందని ఆ కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహకారం ప్రభుత్వం నుండి అందకపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ఎంపీ పురందేశ్వరి తక్షణమే స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకునే దిశగా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నామని అన్నారు. గత వైసీపీ పాలలో అన్యాయం జరిగిందని, కూటమి ప్రభుత్వంలో కూడా న్యాయం జరగకపోతే ఇక ఎవరికి చెప్పుకోవాలని వీరభద్ర రావు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు పరిష్కారం చూపే ఎమ్మెల్యే మా విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. గతంలో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారని వాటిని నెరవేర్చే దిశగా తాపీ మేస్త్రి,ఎలక్ట్రికల్, ప్లంబర్లు,టైల్స్, పెయింటర్స్,వడ్రంగి,వెల్డింగ్,వడ్డెర తదితర నిర్మాణ కార్మికులకు ప్రసూతి,పెళ్లికానుక సహజ మరణం,ప్రమాద మరణం వంటి సంక్షేమ పథకాలు అందేలాగున నేటి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. నేటికీ అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికులు అట్టడుగు స్థాయిలో ఉండడం బాధాకరమని అన్నారు. రాబోయే రోజుల్లో న్యాయం జరిగేంతవరకు నిరసన దీక్షలు చేయడానికి వెనకాడబోమని భవన నిర్మాణ కార్మికుల సంఘాల అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి పెయింటర్స్ అసోసియేషన్ సెక్రటరీ గొంతిన లక్ష్మీ గణపతి,చెల్లూరి శ్రీనివాస్,గోదావరి పెయింటర్స్ గౌరవ అధ్యక్షుడు కొవ్వాడ చిన్నబాబు,తాపీ మేస్త్రిల సంఘం ప్రెసిడెంట్ దూళ్ళ పోసుబాబు,గోదావరి పెయింటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బేదంపూడి సుమన్,సలహాదారులు మల్లినీడి ఆనంద్,చిగురుపాటి రాజు,గోదావరి పెయింటర్స్ గౌరవ అధ్యక్షుడు బొమ్మ బాబురావు,కోట దుర్గమ్మ తాపీ మేస్త్రీ ల సంఘం సెక్రటరీ ఆళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు భవన నిర్మాణ కార్మికుల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రత కల్పించిన చంద్రబాబు నిర్ణయానికి కుడుపూడి సత్తిబాబు కృతజ్ఞతలు

**– గీత కులాలకు బార్లు కేటాయించడంపై శెట్టిబలిజ సంఘాల హర్షనియం..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గీత కులాలకు పది శాతం బార్లు కేటాయించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేయడంపై రాష్ట్రంలోని శెట్టి బలిజ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు విజయవాడ సిటీ శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు బొక్కా సత్యనారాయణ, సంఘం ప్రతినిధులు జుత్తిగ పురుషోత్తం, జుత్తిగ స్టాలిన్ తదితర బృందం మంగళవారం ఉదయం విజయవాడలో రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబును మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ గీత కులాలకు పది శాతం బార్లు కేటాయించాలని సీఎం ఆదేశించడం ద్వారా గీత కులాల జీవనోపాధి అవకాశాలుమెరుగపడతాయన్నారు.



గతంలో మద్యం దుకాణాలలో గీత కులాలకు పది శాతం కేటాయించిన కూటమి ప్రభుత్వం తాజాగా బార్ల కేటాయింపులో కూడా పది శాతం ఇవ్వాలని ఆదేశించడం గొప్ప విషయంగా ఆయన వ్యాఖ్యానించారు. సంప్రదాయ కల్లు గీత వృత్తిలో ఉన్నవారు ఆర్థికంగా ఎదగలేక పోతున్న పరిస్థితులలో కల్లు లభ్యత తగ్గిపోతోందని,తాటి చెట్లు కూడా తగ్గి పోతున్నాయని అన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితిలో ఆ వృత్తిని నమ్ముకున్న వారికి ఆర్థిక భద్రత కల్పించాలని చంద్రబాబు నిర్ణయించడం మంచి పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. వారికి ప్రత్యేక లైసెన్స్ ఫీజులు ఇతర దుకాణాలతో పోలిస్తే తక్కువగా నిర్ణయించడం, ఇప్పుడు బార్లు కూడా అదే రీతిగా కేటాయించారని ,ఇది గీత కులాల జీవితాల పట్ల సీఎం చంద్రబాబుకు ఉన్న అవగాహనకు నిదర్శనమని కుడుపూడి సత్తిబాబు చెప్పారు.

# ఆదిత్య ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లుతో స్వచ్ఛభారత్ ర్యాలీ!







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎస్విజి మార్కెట్ సమీపంలో రిలయన్స్ పెట్రోల్ బంక్ ప్రక్కనన్న ఖాళీ స్థలంలో ఆదిత్య డిగ్రీ కళాశాల,ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల,ఆదిత్య యానిమేషన్ కళాశాల మరియు బిజినెస్ స్కూల్ కి చెందిన ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు 100 మంది నేడు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న వ్యర్థ పదార్థాలను తొలగించి ప్లాస్టిక్ ని ఏరివేసి, కలుపు మొక్కలను పీకి,ఎండిన చెట్లను తొలగించి పరిశుభ్రం చేశారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల ఆదిత్య డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు ( కో ఎ డ్ )డాక్టర్ బి హెచ్ వి రమాదేవి( విమెన్), పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం అత్యంత విజయవం తమైనది. ఈ కార్యక్రమంలో మాగ్నా మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ పర్వత వర్ధిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథిగా ఇండియన్ యూత్ రెడ్ క్రాస్ మెంబర్ డాక్టర్ జి.ఎన్.వి ఎ. డి.ఎస్.మహాలక్ష్మి హాజరయ్యారు. అనంతరం డాక్టర్ పర్వత వర్ధిని నీ డాక్టర్ బి హెచ్. వి. రమాదేవి, బి.విమల ల చేతులమీదుగా శాలువా కప్పి,పూలమాలతో సత్కరించారు. సత్కార గ్రహీత మాట్లాడుతూ ఆదిత్య వాలంటీర్లు ఎప్పుడు స్ఫూర్తిని కలుగజేస్తారని ఈరోజు తనకు కొత్త ఉత్సాహం వచ్చిందని ఎక్కడ ఏ సామాజిక సేవా కార్యక్రమం ఉన్న అక్కడ ఆదిత్య వాలంటీర్లు ఉంటారని ఆమె అన్నారు. ఆమెతో పాటు ఆమె సహాయకురాలు, ఆదిత్య పూర్వ విద్యార్థిని హాజరు కావడం విశేషం. డాక్టర్ జి.వి.ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి స్ఫూర్తిని 2002 నుండి ఇప్పటివరకు తను ఈ కార్యక్రమాలు చేస్తున్నానని, డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఎప్పటికీ 27 మందిని రిపబ్లిక్ డే పంపించామని సేవ తనకు అత్యంత ఇష్టకరమైన వ్యాపకమని తెలియజేశారు. ఎప్పటి వలెనే ఎఫ్.ఎస్. ఎస్. సభ్యులు కె.సుధాకర్, ఆజాద్ రాజు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పోలు కొండ సాయి, శ్రీమతి ఆకుల శిరీష సహకరించారు. ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్, ఎస్. కె. ఎన్ రెహమాన్, డి రామకృష్ణ, ఎం.చంద్రశేఖర్, మరియు గ్రంథాలయ అధికారి వి.అరుణ్ రాజు, బి విమల, సీనియర్ టీం లీడర్ యు.చరణ్ మౌళి, జి వినయ్, సూర్య, మనోజ్,సందీప్, సుమ, యశస్విని,తదితర ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంతో చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛభారత్ ర్యాలీని నిర్వహించారు. మొక్కలు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి!, ప్లాస్టిక్ కవర్లను మానండి చేతి సంచులను వాడండి! వంటి నినాదాలతో వెంకటేశ్వర మార్కెట్ పెట్రోల్ బంకునుండి, షెల్టాన్ పెట్రోల్ బంక్ మీదుగా సోమాలమ్మ గుడి వరకు ర్యాలీ కొనసాగింది. ప్రతి ఆదివారం ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తున్న ప్రోగ్రాం ఆఫీసర్స్ ని చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డాక్టర్ సుగుణ రెడ్డిలు అభినందించారు.

# ప్రజల నెత్తిన స్మార్ట్ మీటర్లతో భారాలు వేయటానికి కుట్ర

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్మార్ట్ మీటర్ల బిగింపు, విద్యుత్ సర్దుబాటు చార్జీలు, విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జాంపేట సబ్ స్టేషన్ వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలియజేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపాలని, అదానీ కంపెనీకి రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు. అదానీ కంపెనీ మనుషులు ప్రతి ఇంటికి వెళ్లి స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని, దీనిపై విద్యుత్ అధికారులను అడిగితే సంబంధం లేదని అంటున్నారని అన్నారు. ప్రజలు స్మార్ట్ మీటర్లు బిగించాలని వస్తే ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కొత్త మీటర్లతోటి ఫోన్లు రీఛార్జి చేసుకునే విధంగా కరెంటు యూనిట్లను కూడా రీఛార్జి చేసుకునేందుకు, ముందుగానే ప్రజల నుండి వేలకోట్ల రూపాయలు డబ్బులు వసూలు చేసుకునేందుకు అదానీ కంపెనీకి కూటమి ప్రభుత్వం సర్వహక్కులు కల్పించిందని విమర్శించారు. విద్యుత్ చార్జీలను అదానీ ఆఫీస్ నుంచి నియంత్రించే విధంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారని అన్నారు. డిమాండ్ ను బట్టి

ప్రజలు స్మార్ట్ మీటర్ల బిగించడానికి వస్తే అడ్డుకోండి
విద్యుత్ ఉద్యమం తప్పదు
ఎన్నికలలో ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన ఓటమి ప్రభుత్వం
సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్
ప్రజా వ్యతిరేక విధానాలు ఆపకపోతే కాలగర్భంలో కలిసిపోతారు
సిపిఐ జిల్లా కార్యదర్శి టీ మధు
ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాంపేట సబ్ స్టేషన్ వద్ద నిరసన ధర్నా

విద్యుత్ ఛార్జీల పెంపుదలను అప్పటికప్పుడు చేపట్టి ప్రజల నెత్తిన భారాలు వేయటానికి కుట్రలు పన్నారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి మధు మాట్లాడుతూగత ప్రభుత్వ కాలములో విద్యుత్ బకాయిల సర్దుబాటు పేరుతోటి ఇప్పుడు విద్యుత్తు చార్జీలలో వేలకోట్ల రూపాయల అదనపు భారాలని మోపటాన్ని ఆయన విమర్శించారు. తక్షణమే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విరమించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, నాయకులు బి.పూర్ణిమరాజు, ఎస్.ఎస్.మూర్తి, పడాల.



రామకృష్ణ, ఐ.సుబ్రహ్మణ్యం, జువ్వల రాంబాబు,ఏఐటీయూసీ నాయకులు కె.రాంబాబు, కొండలరావు, నల్లా రామారావు, అనిల్, ఎస్ సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ రాజమండ్రినగర కార్యదర్శి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరావు, కె. సూరిబాబు, కె భాను ప్రసాద్ పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు,పీడీఎస్యూ టౌన్ సెక్రటరీ దినేష్, డి వై ఎఫ్ ఐ నాయకులు వి.రాంబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఉపాధ్యక్షుడు గుత్తులకు పలువురు నాయకుల శుభాకాంక్షలు

**– మురళీధర్ రావుకు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించిన ఉల్లం రవి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైసీపీ నగర ఉపాధ్యక్షుడు గా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నియమించిన 50 వార్డు మాజీ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధర్ రావుకు ఆ పార్టీ నాయకులు మంగళవారం హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ ఎస్సీ సెల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉల్లం రవి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మురళీధర రావును కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు. ఉల్లంరవి మాట్లాడుతూ మా బాస్ గుత్తుల మురళీధర్ ఇటువంటి పదవులు మరెన్నో పొందాలని కోరుకుంటూ రాబోయే రోజుల్లో ఆ దేవుడి దయ వల్ల రాజమండ్రి ఎమ్మెల్యేగా చూడాలని ఆకాంక్షిస్తూ కష్టంలో ఉన్న ప్రతి మనిషికి అండగాఉండే మంచి మనిషి గుత్తుల మురళీధర్ అని ఆయన కొనియాడారు,ఇటువంటి నాయకుడు రాజమండ్రి ఎమ్మెల్యేగా ఉంటే మరెన్నో సేవలు అందిస్తారని ఆ దేవుడి దయ ప్రజల ఆదరణ ఉంటే దీనిని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు.

## లారీ ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి కరుటూరి

**చారిటబుల్ ట్రస్ట్ చేయూత**



**జగ్గంపేట:విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన కురుకూరి బుల్లి అబ్బులు ఇటీవల లారీ ప్రమాదంలో కాలు కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న కరుటూరి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, కాకినాడ లయన్స్ క్లబ్ సహకారంతో బాధితుడికి ఆర్థిక సాయంగా రూ. 25,000 మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, “ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికే మా ట్రస్ట్ను ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో మరింత మందికి సేవలందించేందుకు సన్నద్ధంగా ఉన్నాం” అని తెలిపారు. సాయం అందుకున్న బుల్లి అబ్బులు ట్రస్ట్కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి భాస్కరరావు, కాకర్ల సత్యం, బూరుగుపల్లి వెంకటరావు, గద్దె భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో నిర్వహణ**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కాకినాడ జిల్లా జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం నిర్వహించే డొక్కా సీతమ్మ క్యాంటీన్ అన్నదాన కార్యక్రమం ఈరోజు కూడా సేవా స్ఫూర్తితో నిర్వహించబడింది. జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా రమేష్ స్వయంగా క్యాంటీన్ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది భోజనం చేయగా, రమేష్ మాట్లాడుతూ, “గత ఎన్నికల అనంతరం ఈ క్యాంటీన్ను ప్రారంభించి, ప్రతి మంగళవారం నిర్విరామంగా సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, గంధం శ్రీను, కనకరాజు, శ్రీమన్నారాయణ, కాయల మణికంఠ, పాలెం బాబీ, అంకం ఓం, సత్తి సోమరాజు, అడబాల వీరబాబు, ముత్యాల వెంకటరాజు, డ్రిల్ మాస్టారు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ కేసులతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది

- ప్రతిపక్షాలను అణగదొక్కుతున్న ప్రభుత్వం
- వైసీపీ నాయకుల విమర్శలు

జైల్లో మిథున్ రెడ్డితో ములాఖత్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** అక్రమ కేసులతో ప్రభుత్వం ప్రతిపక్షాలను అణగదొక్కుతోందని వైసీపీ నాయకులు విమర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో మంగళవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడిరాజా,మాజీ ఎంపీ వంగా గీత,మాజీ మంత్రి పినిపే విశ్వరూప్,మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ములాఖత్ లో కలిశారు.ఆనంతరం జైలు బయట వైసీపీ నాయకులు మీడియాతో మాట్లాడారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ వేలమందికి ఉపాధి కల్పిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.వైసీపీ అధినేత వైయస్ జగన్ తో అనుబంధంగా ఉన్నారనే కారణంతోనే వారిని తీవ్రంగా ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వైయస్ జగన్ తో ఉన్న నేతలను వేధించే ప్రయత్నం దారుణంగా జరుగుతోందని జక్కంపూడి రాజా ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని,ప్రజాస్వామ్యం లో కాదు అడవిలో ఉన్నా మనే భావన కలుగుతుందని విమర్శించారు. పేదలకు మేలు చేయాలన ఆలోచనతోనే పెద్దిరెడ్డి కుటుంబం పనిచేస్తుందని అన్నారు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం సారా తో మొదలైందని ఆయన విమర్శించారు.అక్రమ సంపాదన లిక్కర్ తోనే జరిగిందని, చంద్రబాబును కచ్చితంగా దేవుడు శిక్షిస్తాడని ఆయన శాపనార్థాలు పెట్టారు. మాజీ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా ఏ వర్గం పైనా ప్రభుత్వానికి శ్రద్ధ లేదని మహిళలపై మానభంగాలు కిడ్నాపులతోనే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. కక్ష సాధింపు దారుణంగా జరుగుతోందని,అక్రమ కేసులు పెట్టండమే లక్ష్యంగా రాష్ట్రం నడుస్తుందని, అంబేద్కర్ రాజ్యాంగం నడవటం లేదని ఆమె అన్నారు.ఉద్యోగులను పావులుగావాడుకుంటున్నారని, జర్నలిస్టులను అరెస్టు చేసినప్పుడు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్లను కూడా వెనక్కి పంపిన సందర్భాలు ఉన్నాయని, మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వంగా గీత చెప్పారు. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ గడచిన 15 నెలల కాలంలో తాను ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేక పోయిందని, ప్రజల దృష్టి మరల్చటానికి ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, తన కుమారుణ్ణి కూడా అక్రమంగా అరెస్టు చేసి 27 రోజులు అన్యాయంగా జైల్లో పెట్టారని ఆయన గుర్తు చేశారు. మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ మిథున్ రెడ్డి కుటుంబాన్ని పాతాళానికి తొక్కేందుకు చేసిన ప్రయత్నమే ఈ అక్రమ అరెస్టని,దీనికి సంబంధించి స్క్రీన్ ప్లే డైరెక్షన్ నారా చంద్రబాబు దేనని ఆయన ఆరోపించారు. పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని గమనించాలని, రాజకీయ నేతల చేతిలో పావులుగా మారొద్దని ఆయన కోరారు. చంద్రబాబు మెప్పుకోసమే అక్రమ అరెస్టులు చేస్తున్నారని,ఫామ్ హౌస్ లో దొరికిన డబ్బు చంద్రబాబు దనని ఆయన అన్నారు.వెంకటేష్ నాయుడు చంద్రబాబు వెనుక ఉండి అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, రూ.11 కోట్ల రూపాయలు చూపించారని, కోర్టు మొటికాయలు వేసిందని దీనికి.అధికారుల సిగ్గుపడాలని ఆయన అన్నారు.ప్రొసీజర్ డీవియేట్ అయితే అధికారులు కూడా శిక్షార్హులవుతారని జగ్గిరెడ్డి చెప్పారు.

# పబ్లిసిటీ కోసం మహిళల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కంబాల

పట్టించుకోని పోలీసులు



**సీతానగరంవిశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం రాజు కళ్యాణ మండపంలో హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు,బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాసరావు మంగళవారం ఏర్పాటు చేసిన బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమమునకు మండల వ్యాప్తంగా ఉన్న మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. హాజరైన మహిళలకు రాజు కల్యాణ మండపం సరిపోకపోవడంతో ఆరుబయటే టెంట్లు వేసి వందలాది మంది మహిళలను బంగారు వరలక్ష్మి కానుక పేరుతో కిక్కిరిసిపోయేలా కూర్చోబెట్టారు. మహిళలను గేటు బయటకు రాకుండా కంబాల అనుచరులు నిర్బంధించడంతో చిన్నపిల్లలతో వచ్చిన తల్లులు ఉక్క పోతకు గురై తల్లడిల్లిన సందర్భం అక్కడ ఏర్పడింది. గతంలో ఇదే కళ్యాణ మండపంలో ఒక యువకుడు ఉరు పోసుకుని చనిపోయిన సందర్భం లేకపోలేదు.గ్రౌండ్ ఫ్లోర్,పైన అంతస్తు నిండి పోగా ఆరు బయట కూర్చున్న మహిళలు బంగారు కానుక విషయం ఆ దేవుడే ఎరుగు ఏ ఒక్క మహిళకైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి దిక్కేవరంటూ పలువురు మహిళల నుండి ఆ నోట ఆ నోటా విమర్శలు వినిపించాయి. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో బంగారు వరలక్ష్మి కానుక పేరుతో ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆనందంగా వచ్చి వెళ్లే లాగున విశాలమైన ప్రాంతాన్ని శ్రీనివాస్ ఏర్పాటు చేసి ప్రజల రక్షణార్థమైన చర్యలు చేపట్టాల్సిన కంబాల ఎందుకు ప్రజలు ఇలాంటి ఇబ్బందులు పడే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. ఏది ఏమైనా పలు సేవా కార్యక్రమాల్లో తనదైన శైలిలో కంబాల గోకవరం,కోరుకొండ,రాజానగరం వంటి పలు మండలాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొందిన కంబాల ఎందుకు బంగారు వరలక్ష్మి కానుక పేరుతో మహిళలు ఇబ్బందులు పడే విధంగా కాకుండా ప్రజల రక్షణ చర్యలు కూడా చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఇంత ఇబ్బందికర వాతావరణం ఎదురైనా మండల పోలీసులు భద్రతా చర్యల విషయంలో అక్కడ లేకపోవడంపై పలువురు మహిళలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన కంబాల సీతానగరం మండలంలో కూడా గుర్తింపు పొందేందుకు చూస్తున్నట్లుగా తెలుస్తోందని పలువురు అంటున్నారు. అందుకు మండల మహిళలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడిగా కంబాల శ్రీనివాస్ కు ప్రజల్లో ఆదరణ ఉంది. దానికి తోడు బిజెపి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో రాబోయే రోజుల్లో కచ్చితంగా బిజెపి పార్టీ తరపున మంచి పదవిని పొందుతారనే మాటలు ప్రజల నుండి బలంగానే వినిపిస్తున్నాయి. సేవా కార్యక్రమాలతో పాటుగా సమావేశాల్లో మహిళల భద్రతా చర్యలు చేపడితే బాగుంటుందని పలువురు అంటున్నారు.

# ది.రాజపూడి ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**జగ్గంపేట : విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని ది. రాజపూడి ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ఉప్పలపాటి వెంకటేశ్వరరావు (బుల్లెబ్బు) ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా రాజపూడి సెంటర్లోని టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి, అక్కడినుండి వందలాది మంది కార్యకర్తలతో పాటు పాదయాత్రగా సొసైటీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.సొసైటీ సీఈవో పిల్లా అప్పారావు నూతన చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం రిజిస్టర్ బుక్‌లో సంతకం చేసి ఉప్పలపాటి వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీ సభ్యులుగా చింతల కన్నారావు (జే.కొత్తూరు), గండికోట శ్రీను (మన్యం వారి పాలెం) ప్రమాణ స్వీకారం చేశారు.రాజపూడి గౌరీ శంకర్ కళ్యాణ మండపంలో రేఖ బుల్లి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ ఉప్పలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరించి సొసైటీని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ %–% ప్రస్తుతం రాజపూడి సొసైటీ 14 కోట్ల రూపాయల టర్నోవర్ వద్ద నిలిచిపోయిందని, దాన్ని 50 కోట్ల రూపాయల వరకు విస్తరించి, మరింత విస్తృతంగా రైతులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన అవకతవకలను సరిచేసి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని నూతన చైర్మన్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో

ఎస్‌వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఆడప భరత్, జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, వీరం రెడ్డి కాశీబాబు, పోతుల మోహనరావు, జడ్పిటిసి తోట గాంధీ, కందుల చిట్టిబాబు, సొసైటీ చైర్మన్లు బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, కందుల కొండయ్య చౌదరి, కంటిపూడి సత్తిబాబు, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాజపూడి సర్పంచ్ బుసాల విష్ణుమూర్తి, బస్వా చినబాబు, తుమ్ కుమార్, కందుల విజయ్, సర్వసిద్ధి లక్ష్మణరావు, బీజేపీ నాయకులు కందుల అచ్యుతరామయ్య, జనసేన శివ, టిడిపి నాయకులు గనిశెట్టి సన్యాసిరావు, అనంతలక్ష్మి, నకిరెడ్డి సూర్యవతి, కమ్మిల వెంకన్న కాపు, కొల్లు రామకృష్ణ, పోత్రు కృష్ణ, పోత్రు రాముడు, కేసినిడి శ్రీను, బద్ది సురేష్, గళ్ళ శ్రీను, గుడివాడ రాజారావు, వల్లెపు అన్నవరం, అప్పన వీరబాబు, బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గచందక రమణ, నంగన శ్రీను, బత్తుల గణేష్, కందుల సత్యనారాయణ, పెదగాడ శ్రీను, కందుల పూస కనకాల రామకృష్ణ, కోరాడ అబ్బు, డోకల శివ తదితరులు పాల్గొన్నారు.

# బెన్నబాబుకు "మదర్ థెరెస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్" పురస్కారం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబును మదర్ థెరీస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్ పురస్కారం వరించింది. 1993 వ సంవత్సరంలో కలకత్తాలోని మదర్ థెరీస్సా ఆశ్రమంలో మదర్ థెరీస్సాతో కలిసి కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన మే నెలలో మదర్ థెరీస్సా చేతుల మీదుగా బెన్నబాబు ఓ అవార్డును అందుకున్నారు. అయితే ఈయన గత కొన్ని దశాబ్దాలుగా వైద్య రంగంలో అనేక సేవలు అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, రాష్ట్ర సమాచార ప్రచార శాఖ కార్యదర్శిగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ టైం మెంబర్ గా, సెయింట్ జాన్ ఆంబులెన్స్ సర్వీసు లైఫ్ మెంబర్ గా, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోలు ఆర్గనైజేషన్ లైఫ్ టైం మెంబర్ గా, నేషనల్ యాంటీ కరప్షన్ కమిషన్ లైఫ్ టైం మెంబర్ గా ఉంటూ అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలతో పాటుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నందుకు సెప్టెంబర్ 5 న "మదర్ థెరెస్సా వర్ధంతి", ఆగష్టు 15 న 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాలను పురస్కరించుకుని పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వెల్ రెడ్ ఫౌండేషన్ సంస్థ "మదర్ థెరీస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్" పురస్కారాన్ని ప్రతిపాడు సెయింట్ జోసెఫ్ ఆశ్రమం (హాస్పిటల్ %ఛ% లెప్రోసీ హోమ్)లో ఆశ్రమ సుపరింటెండెంట్ సిస్టర్ రిన్సీ సోమవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా "మదర్ థెరీస్సా బుక్ అఫ్ ఇండియా ప్రైడ్" అవార్డు గ్రహీత పదిలం బెన్నబాబు స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మేరీ జాన్, సిస్టర్ రెజెస్ లు పాల్గొన్నారు.

# కొంతంగి సర్పంచ్ రామస్వామి ఆకస్మిక మరణం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగి సర్పంచ్ దూడల రామస్వామి ఆకస్మిక మరణానికి గురయ్యారు. ఈయన వయోభారం, ఆరోగ్యం సమస్యతో మరణించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ గా ఎన్నిక అయిన ఈయన ప్రజా రంజకంగా పంచాయతీ పాలన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో హఠాత్తుగా ఈయన అస్వస్థతకు గురయ్యారు. కిడ్నీ సంబంధిత అస్వస్థతగా వైద్యులు నిర్ధారించారు. దీంతో ఈయనకు విశాఖపట్నంలోని ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీలో వారం రోజులుగా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు. ఐతే ఐదు రోజుల క్రితం పూర్తిగా స్వస్థత పొందిన ఈయన ఆదివారం హఠాత్తుగా కార్డియో అరెస్టుకు గురయ్యారు. ఐతే వెంటనే ఆయనకు సిపీఆర్ చేసి ప్రాణాలను నిలబట్ట కలిగినప్పటికీ ఆ తర్వాత రామస్వామి బ్రెయిన్ డెడ్ అయి సోమవారం ఉదయం ఆస్పత్రిలోనే మరణించారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కొంతంగికి తరలించుకు వచ్చి కుమారుడు శివకుమార్ అంత్యక్రియలను నిర్వహించారు. ఇంకా సర్పంచ్ కాలం పూర్తి కాకుండానే అకాలంగా మరణించిన ఈయన భౌతిక కాయాన్ని సందర్శించి పలువురు నివాళులు అర్పించారు. ఆత్మ శాంతికి ప్రార్థించారు. తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలంలోని కడపటి పంచాయితీ ఎన్నికల్లో వైకాపా ఘన విజయం సాధించింది. మండలంలోని 14 పంచాయితీల్లోని సర్పంచ్ పదవులూ కండగుత్తగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలో చేరి పోయాయి. తెలుగు దేశం పార్టీ నుంచి ఏ ఒక్క సర్పంచ్ కూడా విజయం సాధించలేదు. ఈ ఎన్నికలతో మండలం వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ సర్పంచ్ ప్రజా ప్రాతినిధ్యం తుడుచు పెట్టుకు పోయింది. ఇంతటి ఘన విజయం సాధించిన 14 మంది సర్పంచుల్లో గ్రామాన్ని అభివృద్ధి పదంలో ఓ మెట్టు పైనే ఉంచిన మంచి పేరు సంపాదించుకున్న సర్పంచ్ దూడల రామస్వామి మరణం గ్రామానికి తీరని లోటుగా కొందరు ప్రజలు అభివర్ణించారు. ఆయన ప్రజల హృదయాల్లో సజీవంగానే ఉన్నారని కొందరు వ్యాఖ్యానించారు.

## ఏపియుడబ్ల్యూజె అధ్వర్యంలో నిరసన



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం జగ్గంపేట లో పాత్రికేయులు నిరసన తెలిపారు. ఆగస్టు 5 న జర్నలిస్టుల డిమాండ్స్ డే గా నిర్వహించాలని రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జగ్గంపేట, గండేపల్లి ఏపియు డబ్ల్యుజె సభ్యులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి చిక్కాల మణికంఠ, పూర్వపు జిల్లా ట్రెజరర్ బాబులు, జిల్లా నాయకులు సుంకర శ్రీనివాస్, రాయుడు సూర్యప్రకాశరావు, నియోజకవర్గ నాయకులు కాపవరపు భాస్కరరావు, గండేపల్లి కార్యదర్శి నేదూరి శ్రీధర్, జగ్గంపేట మండల సభ్యులు వి ఎస్ ఎన్ మూర్తి, వెంపాటి రామారావు, రిషిరామ్, మధు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఏపియుడబ్ల్యూజె అధ్వర్యంలో కిర్లంపూడి లో నిరసన




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం కాకినాడ జిల్లా కిర్లంపూడిలో పాత్రికేయులు నిరసన తెలిపారు. ఆగస్టు 5 న జర్నలిస్టుల డిమాండ్స్ డే గా నిర్వహించాలని రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం ఏపియు డబ్ల్యుజె సభ్యులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి తహసీల్దార్ చిరంజీవికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కిర్లంపూడి మండల అధ్యక్షులు మరియు జిల్లా కమిటీ సభ్యులు గండే కొండారావు(నాని) జిల్లా కమిటీ సభ్యులు నేదూరి లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ ముద్రగడ రమేష్, కోశాధికారి ఆడారి సురేంద్ర, సభ్యులు టీ. వి.వి కృష్ణ, పడాల శివ మరియు పాత్రికేయ మిత్రులు అందరూ పాల్గొన్నారు.

## నాటుసారాయిముద్దాయిపై పీడీ యాక్ట్ నమోదు



**కాకినాడ రూరల్,విశ్వంవాయిస్:** ప్రొహిబిషన్ %ఛ% ఎక్సైజ్ స్టేషన్ కాకినాడ నార్త్ పరిధిలోని సామర్లకోట మండలం ప%శీ%ద్రవాడ గ్రామానికి చెందిన గెద్దడ రాఘవ భర్త :సత్యనా రాయణ అనే ఆమె నాటు సారాయి కలిగి ఉండుట మరియు అమ్మకం జరుపుతూ డిసెంబర్ 2023 నుండిఇప్పటివరకు (6) నాటు సారాయి కేసుల్లో పట్టుబడి, ఆమె తరచుగా ఇదే వ్యాపారం చేస్తూ ఎన్ని కేసుల్లో పట్టుబడిన, నాటు సారాయి అమ్మకాలు మానకుండా మళ్ళీ మళ్లీ అదే వ్యాపారం చేస్తున్న నందున ఎక్సైజ్ సూపరింటెండెంట్ కాకినాడ ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టర్ మరియు జిల్లామేజిస్ట్రేట్ కాకినాడ జిల్లా వారు ఆమె పై పీడీ యాక్ట్ నిర్బంద ఉత్తర్వులు ను జారీ చేశారు. ఉత్తర్వులు ను శ్రీమతి గెద్దడా రాఘవ కు అమలు జరిపి ఆమెను మంగళవారం ప్రత్యేక మహిళా కారాగారానికి తరలించారు. నవోదయం లో భాగంగా ఈ పి డీ యాక్ట్ నమోదు చేసినట్లు కె. రామ మోహన రావు ప్రొహిబిషన్%ఛ%ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మీడియాకు తెలిపారు.నాటు సారాయి తయారీ మరియు అమ్మకం వంటి వ్యాపారం చేసే వారి పై కఠినమైన చర్యలు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మరియు జిల్లా పోలీసు యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఆదర్ష్ కళాశాల డైరెక్టర్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**గొల్లప్రోలు, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో ఆదర్ష్ ఇంజనీరింగ్ కళాశాల నందు మంగళవారం కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 98 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు మాట్లాడుతూ...18 ఏళ్లు పైబడిన వారు, ఆరోగ్యంగా ఉన్నవారు ఏడాదిలో నాలుగుసార్లు రక్తదానం చేయవచ్చున్నారు. రక్తదానం చేసిన వారిలో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం ఎంతో అవసరం పడుతుందని, అలాంటి సమయాల్లో రక్తం అందించే ప్రతి ఒక్కరూ ప్రాణదాతలేనని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ, పెద్దాపురం రోటరీ క్లబ్ సిబ్బంది, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లిలో మెగా రక్తదాన శిబిరం





## ఎన్ఆర్ఐ కల్లేపల్లి రాజేష్ జన్మదినం సందర్భంగా ఘన కార్యక్రమం

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** జగ్గంపేట మండలంలోని కాట్రావులపల్లిలో ఎన్ఆర్ఐ కల్లేపల్లి రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక యువత ఆధ్వర్యంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పసుపులేటి పవన్ కుమార్ నేతృత్వంలో 'టీం రాజేష్' సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, "కల్లేపల్లి రాజేష్ వ్యాపార రీత్యా విదేశాల్లో ఉన్నా, తన సొంత గ్రామంపై ఉన్న మమకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలి," అని సూచించారు. రక్తదాన శిబిరం ముగిశిన అనంతరం జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో రమేష్ పాల్గొని కల్లేపల్లి రాజేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని రాజా విలాస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో 86 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్, కాట్రావులపల్లి సేవా సమితి సంయుక్తంగా ఈ కార్యక్రమానికి సహకరించాయి. వైద్యులు రక్తదాతల నుంచి శుభ్రంగా, క్రమబద్ధంగా రక్తాన్ని సేకరించారు.కేవలం రక్తదానంతో కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడంతో పాటు, గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ చర్యలు గ్రామ ప్రజల్లో మంచి స్పందనకు దారితీశాయి. సేవా కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి.రాజేష్ అభిమానులే నేటి ప్రాణదాతలు. గ్రామంలోనే 100 మందికి పైగా యువకులు ముందుకొచ్చి రక్తదానం చేయడం సంతోషకర విషయం," అని శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రాజేష్ తెలిపారు. పుట్టినరోజును ఒక సాధారణ వేడుకలా కాకుండా, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలుగా జరపాలన్నదే మా ఉద్దేశ్యం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ట సుగుణరావు, మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, నీటి సంఘం అధ్యక్షులు కంటే రామారావు, బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర, తోలాట వీరబాబు ,కాట్రావులపల్లి సేవా సమితి సభ్యులు మద్దూరి ప్రసాద్, సుంకర తారక్, పార్సి వేణు, కర్రి శ్రీనివాస్ రెడ్డి, సముద్ర ఫ్లెక్స్ అండ్ ప్రింటింగ్ గణేష్ సహా అనేకమంది జనసేన కార్యకర్తలు, టీం రాజేష్ సభ్యులు విరివిగా పాల్గొన్నారు.

# జగన్ విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి

– ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హితవు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ నైతిక విలువలతో కూడిన రాజకీయాలను మాత్రమే చేయాలని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హితవు పలికారు. గత ఎన్నికల్లో చిత్తుగా ఓడి, కనీసం ప్రతిపక్ష హోదా కూడా సంపాదించలేని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు ఇప్పటికీ మారక పోవడం దారుణం అన్నారు. జగన్ గానీ, ఆయన అనుచరుల ప్రవర్తనలో గాని మాటల్లో గాని ఇప్పటికీ ఎలాంటి మార్పు రాకపోగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా వివిధ ఉన్నత పదవులు అలంకరించిన వ్యక్తులు సైతం నైతికతను విడిచిపెట్టి, సమాజం గమనిస్తుందనే భయం లేకుండా అసభ్య పదజాలాన్ని వినియోగించడం.. మహిళా ఎమ్మెల్యేపై సైతం అసభ్యపద జాలంతో మాట్లాడడం చాలా దారుణం అన్నారు. అలాంటి వ్యక్తులను పెంచి పోషిస్తున్న మాజీ ముఖ్యమంత్రి లాంటి వ్యక్తులు రాజకీయాల్లో కొనసాగడం దురదృష్టకరం అని ఎమ్మెల్యే చింతించారు. నిత్యం విలువలు, విశ్వసనీయత అంటూ కబుర్లు చెప్పే మాజీ ముఖ్యమంత్రి



జగన్మోహన్ రెడ్డికి ఆ పదాలు, నైతిక విలువలపై అవగాహన లేదని అర్థం అవుతుందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం చెందిన తర్వాత కూడా నిత్యం అబద్దాలు చెబుతూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి చెప్పే నీతులకు, చేసే పనులకు సంబంధం ఉండటం లేదు... తన అనుచరులతో తల్లి, చెల్లిని కూడా అవమానపరిచే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి... అలాంటి వ్యక్తికి మహిళల పట్ల గాని, సమాజం పట్ల గాని గౌరవం ఉంటుందని అనుకోవడం భ్రమే అవుతుంది... సొంత బాబాయి మరణంపై సాక్షి ఛానల్, పేపర్ ని అడ్డం పెట్టుకొని తప్పుడు రాతలు రాయిస్తూ, తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. గుండె పోటు, గొడ్డలి పోటంటూ, నారాసుర రక్త చరిత్ర అంటూ రకరకాల కథనాలతో సొంత బాబాయి మరణంపై నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేశారు. మరణించిన బాబాయ్ వ్యక్తిగత జీవితంపై కూడా సాక్షి వేదికగా తప్పుడు ప్రచారాలు చేశారు. సొంత చెల్లెలు, అమ్మను సైతం ఇబ్బంది పెట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ ను వేధించి హింసించి అతని మరణానికి కారణమైన వ్యక్తులను ఈ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోట రామచంద్రయ్యను చంపిన విధానం కూడా ఎవరూ మర్చిపోరు. మీలాంటి వ్యక్తులకు రాజకీయాల్లో కొనసాగే హక్కు గాని అర్హత గానీ లేదు. నాసిరకంతో కూడిన కల్తీ మద్యం వ్యాపారం చేసి రాష్ట్రంలో ఎందరో ప్రాణాలను బలితీసుకున్నారు. వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. గంజాయి స్మగ్లర్లను పరామర్శించడం కోసం ఒక మాజీ ముఖ్యమంత్రి వెళ్లడం అత్యంత విడ్డూరం. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి, విలువలతో కూడిన రాజకీయం చేయాలని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ ఉన్నానని జగన్ పై ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నిప్పులు చెరిగారు.

## చేయూత పరమావధి కావాలి ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలతో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, లంక సాయిబాబు వనమాడి మోహన్ తదితరులు పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కొండబాబుతో పాటు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ ఎస్వీఎస్ రావు లాంచనంగా ప్రారంభించారు. 16 సైకిల్లను పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రాజశేఖర్ ప్రారంభించారు. 3 అంబులెన్స్ సర్వీస్ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. మహిళలకు ఉపాధి నిమిత్తం కొత్త కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా అతిథులు చేతుల మీదుగా అందజేశారు. పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖుల చేతుల మీదుగా సుమారు 80 మందికి అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ తరపున విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం గొప్ప విషయంగా కొనియాడుతూ చేయూత రవి స్థాపించిన సంస్థ మరింతగా వృద్ధి చెందాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ బంగారు కుటుంబ కార్యక్రమంలో భాగస్వావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు . ఆర్భాటాలకు పోకుండా నగదును సామాజి సేవకు ఖర్చు చేయడం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా చేయూత రవి ఉన్నారని కొనియాడారు. చేయూత సంస్థ నిర్వహణకు రోటరీ గోల్డెన్ జూబ్లీ భవనాన్ని అందజేయడం వల్ల ఎంతోమంది పిల్లలకు తద్వారా కుటుంబాలకు మేలు చేశారని నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరు చేయడానికి తప్పక కృషి చేస్తామని అప్పటివరకు భవనాన్ని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా డాక్టర్ రావు, డాక్టర్ గోపిలను ఎమ్మెల్యే కొండబాబు కోరారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ద్వారా సమాజంలో అనాధలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని నేడు 70 మంది దాకా ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అని ఉచితంగా సమకూర్చడం వల్ల మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఏర్పడిందని ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే కొండబాబు పి ఫోర్ పథకానికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారని అందులో భాగంగా నలుగురిని దత్తత తీసుకున్నట్లు ఆ పిల్లల సమక్షంలో చేయూత రవి అధికారికంగా ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 శాసనసభ నియోజకవర్గాలలో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తున్నామని రవి వివరించారు.

## .పోలీస్ సెలక్షన్స్ ఫలితాలలో, పోలీస్ కానిస్టేబుల్స్‌గా ఎంపికైన 15 మంది హోంగార్డ్స్ ను అభినందించిన,జిల్లా ఎస్పీ....



**కాకినాడ క్రైమ్:విశ్వం వాయిస్ న్యూస్** పోలీస్ కానిస్టేబుల్ గా విజయం సాధించిన 15 మంది హోమ్ గార్డ్స్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.పోలీస్ కానిస్టేబుల్స్ గా విజయం సాధించిన 15 మంది హోంగార్డ్స్ మాట్లాడుతూ, మాకు చదువుకోవడానికి, శ్యామ్ ఇన్స్టిట్యూట్ నుండి మెటీరియల్స్ తెప్పించి, ఇచ్చి, మాకు చదువుకోవడానికి, రెస్ట్ కూడా ఇచ్చి, మా విజయాలకు దోహదం చేసిన, కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బిందు మాధవ్ కు ధన్యవాదాలు చెప్పుకుంటున్నామని తెలిపి, పోలీస్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన హోంగార్డ్స్ జిల్లా ఎస్పీని సత్కరించినారు.కాకినాడ జిల్లా ఎస్పీ ,బిందు మాధవ్ మాట్లాడుతూ, పోలీస్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన ప్రతి ఒక్కరినీ, పేరుపేరునా అభినందిస్తూ, మీరు ఇంకా ముందు ముందు ఇంకా మంచి మంచి ఉద్యోగాలు,సాధించాలని, ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలుపుతూ,9 నెలల శిక్షణలో బాగా నేర్చుకుని, జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో , అడిషనల్ ఎస్పీ, ఏ.ఆర్ ,ఎస్ శ్రీనివాసరావు, ఎస్ బి. డి ఎస్ పి, డీఎస్పీ ఏ ఆర్ శ్రీహరి రావు, హోంగార్డ్సు ఆర్ఐ ఎమ్. నరసింహమూర్తి మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. పిల్లలకు తల్లి తర్వాత అంగన్వాడీలే తొలి గురువులు

## ఏడు నెలలు...148 మంది అధికారులు

**హైదరాబాద్ :** తెలంగాణ ఏసీబీ జనవరి నుంచి జూలై వరకు 148 కేసులు నమోదు చేసింది. 93 ట్రాప్ కేసులు, 9 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 15 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 11 రెగ్యులర్ ఎంక్వైరీలు, 17 ఆకస్మిక తనిఖీలు ఉన్నట్లు వెల్లడించింది.గత కొద్ది నెలలుగా తెలంగాణ ఏసీబీ దూకుడుగా ముందుకెళ్తోంది. అవినీతి అధికారులను పక్కాగా పట్టేసుకునే పనిలో ఉంటోంది. గతేడాది కూడా భారీగానే కేసుల సంఖ్య నమోదైంది. ఈ ఏడాదిలోనూ ఎక్కువ సంఖ్యలోనే అధికారులు, సిబ్బంది చిక్కుతున్నారు. జనవరి నుంచి జూలై నెల వరకు నమోదైన కేసుల వివరాలను ఏసీబీ ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.తెలంగాణ అవినీతి నిరోధక శాఖ? (ఏసీబీ) జూలైలో 13 ట్రాప్ కేసులు నమోదు చేసింది. అంతేకాకుండా ఒక ఆదాయానికి మించిన ఆస్తుల కేసు, ఒక క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు, ఒక సాధారణ విచారణ, ఆరు ఆకస్మిక తనిఖీలతో సహా మొత్తం 22 కేసులను నమోదు చేసింది.ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు/ప్రైవేటు వ్యక్తులతో సహా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారి ఒకరు తెలిపారు. వివిధ శాఖల ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమాస్తుల కేసులో రూ.11.5 కోట్ల విలువైన ఆస్తులు బయటపడ్డాయి.

## అదాని స్మార్ట్ కరెంట్ మీటర్ మా ఇంటికి వెయ్యొద్దు.

–అసిస్టెంట్ ఇంజనీర్ రాజు కి సిపిఎం కాకినాడ రూరల్ కమిటీ వినతి

**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్** అదాని స్మార్ట్ కరెంటు మీటర్ ఇంటికి, షాపులకు వేయొద్దని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారాలు వేయొద్దని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజుకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ రూరల్ మండలం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, వలసపాకల ఏరియా శాఖ కార్యదర్శి తొట్టిపూడి రాజా మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై నిత్యవసర వస్తువులు సరుకులు పై భారాలు వేస్తుందన్నారు. దేశంలో విద్యుత్ రంగాన్ని అదాని సంస్థకు అప్పజెప్పాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. అదాని స్మార్ట్ మీటర్లు ఆంధ్రప్రదేశ్లో రెండు కోట్లు మీటర్లు ప్రతి ఇంటికి బిగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలపై విద్యుత్ బారాల వేస్తూ అదానీ సంస్థకు లాభాలు చేకూర్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అదానీ స్మార్ట్ కరెంటు మీటర్లు బిగిస్తుంటే ప్రతిపక్షంలో ఉన్న నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో అదాని స్మార్ట్ మీటర్లను మీ ఇంటికి బిగిస్తే పగలగొట్టండి అని పిలుపు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ తో ఒప్పందం చేసుకొని ఈ రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లు బిగించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదాని స్మార్ట్ మీటర్ వలన ప్రతి నెల వచ్చే కరెంటు చార్జీ కంటే మూడు రెట్లు అదనంగా వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రీపెయిడ్ మీటర్ వలన ముందుగానే రీఛార్జ్ చేయించుకోవాలని రీఛార్జ్ అయిపోతే కరెంట్ ఆగిపోతుంది అన్నారు. ప్రజలు వ్యతిరేకిస్తే అదాని స్మార్ట్ కరెంట్ మీటర్లను బిగించడం ఆపేస్తున్నారని ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ వారాలు తగ్గించకుండా ఉంటే భవిష్యత్తులో ప్రజలను, ప్రజాసంఘాలను కలుపుకొని ప్రజా వేదిక ద్వారా ఉద్యమిస్తామని అన్నారు. రమణయ్యపేట డి 4 సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వై. రాజుకు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాకినాడ రూరల్ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, ఆత్మకూరు కృష్ణాజీ, నాగేంద్ర, చంద్రశేఖర్, అప్పలరాజు, శ్రీను, సూరిబాబు, ఎం. శ్రీను, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి మండలం టిడిపి కార్మిక విభాగం అధ్యక్షులుగా కానూరీ గంగాధర్ (కాసులు)



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడిగా ఎస్ తిమ్మాపురం గ్రామానికి చెందిన కానూరీ గంగాధర్ (కాసులు) ను జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ నియమించారు. ఈ సందర్భంగా కాసులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో కిర్లంపూడి మండలం కార్మిక విభాగం అధ్యక్షులుగా నిర్మించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి, మండల అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మండలంలో కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి ఎమ్మెల్యే నెహ్రూ, నవీన సహకారంతో కృషి చేస్తానని అన్నారు. కాసులకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడసిటీ ఎమ్మెల్యే కొండబాబు..




**కాకినాడ కలెక్టరేట్:విశ్వం వాయిస్ న్యూస్** పేదరిక నిర్మూలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పీ4 కార్యక్రమం అమలులో భాగంగా మంగళవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే కొండబాబు హాజరయ్యారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులు ప్రోత్సాహించడం, జిల్లాలో బంగారు కుటుంబాల దత్తతు ప్రక్రియ తదితర అంశాలపై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లుకు, ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. వీసీ లో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంఖవరంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై శిక్షణ





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్న పిల్లలకు తల్లి ఒడి తొలి గురువు ఐతే... ఆ తల్లి తర్వాత తొలి గురువులు అంగన్వాడీ కార్యకర్తలేనని ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభివర్ణించారు. అమ్మాయి ఐనా, అబ్బాయి ఐనా ప్రాథమిక పాఠశాలల విద్యా ప్రవేశాలకు ముందే అంగన్వాడీ కేంద్రాల్లో చేరుతారు. అప్పుడు మీరు (అంగన్వాడీ కార్యకర్తలు) తొలి గురువులు అవుతారు. మీ అంగన్వాడీ కేంద్రాల్లోని మానసిక ప్రశాంత వాతావరణంలో శారీరకంగానూ, జ్ఞానంలోను ఎదుగుదలను ఆరంభిస్తారు. అందువల్ల అంగన్వాడీ కేంద్రాలను కార్యకర్తలు మరింత సమర్ధవంతంగా శక్తివంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు, వెలుగు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, మహిళా సంరక్షణా కార్యదర్శులకు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శంఖవరంలోని శ్రీవీరవేంక సత్యనారాయణ స్వామి కల్యాణం మండపంలో కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్సల్య పథకంలో బాలల హక్కుల పరిరక్షణ శిక్షణ కార్యక్రమం, ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలను మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ. పర్వత వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొని తొలుత జ్యోతీ ప్రజ్వలనం చేసి. ఆపై ఊయలను ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనాధ శిశువులను అక్కున చేర్చుకుని ఆదరించేందుకు ఉద్దేశించిన ఐసిడిఎస్ ఊయల (పథకం) భావన గురించి ఎమ్మెల్యే వివరిస్తూ... ఊయల భావన అనేది ఒకరకంగా సంతోషించ తగ్గది, మరొక రకంగా బాధాకరం అయిన విషయమని అన్నారు. అనాధ శిశువులు, తల్లిదండ్రులు చెత్త కుప్పల్లో విడిచిపెట్టిన శిశువులను ఊయల పథకంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అక్కున చేర్చుకుని అందరించడం, ఆలాన పాలన చూడటం, ఔత్సాహికులకు చట్టబద్ధంగా దత్తతకు ఇవ్వడం, శిశువులు అవసరం లేని వారు తమ పిల్లలను ఊయల పథకంలో ప్రభుత్వానికి అప్పగించడం వంటివి సంతోషకరమైన విషయాలు అయితే పురుట్లోనే అనాధ శిశువులు, అనాధ పిల్లలుగా మిగిలి పోవడం, చెత్త కుప్పలు, మొక్కలు, చెట్ల పొదల పాలు కావడం వంటి దుర్ఘటనలు చాలా బాధాకరం. ఇటువంటి దుస్థితి ఏ పిల్లలకూ ఎప్పటికీ రాకూడదని ఎమ్మెల్యే సత్యప్రభ తన అమ్మ మనసును ఆవిష్కరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ఉన్నా ఎన్ని అవగాహనా కార్యక్రమాలను నిర్వహించినా ఇంకా మారు మూల పల్లెల్లో అక్కడక్కడా బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని పూర్తిగా అంతమొందించాల్సిన అవసరం ఉంది. బాల్య వివాహాల నిరోధం, బాలల హక్కుల పరిరక్షణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి చట్టాలపై అవగాహన కల్పించి బాలలను పరిరక్షించాల్సిన సామాజిక బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల అవగాహనా కార్యక్రమాల నిర్వహణ లక్ష్యానికి అనుగుణంగా ఈ అంశానికి మద్దతునిస్తూ శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ... తల్లిపాల విశిష్టత, ప్రాముఖ్యత, ఆవశ్యకత, శిశు జననమైన తొలి అర్ధగంటలోనే స్తన్యం ఇవ్వడం, పాలివ్వడంలో తల్లులు పాటించాల్సిన పలు జాగ్రత్తలను సోదాహరణంగా వివరించారు. రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గౌతు సుభాష్, శంఖవరం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బచ్చల గంగ తదితరులు ప్రసంగించారు. సభ ప్రారంభానికి ముందే దృశ్య, శ్రవణ మాధ్యమంలో పలు అంశాలపై సభికులకు కాకినాడ జిల్లా మిషన్ వాత్సల్య పథకం అధికారి వెంకట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ శిక్షణను ఇచ్చారు. వెల్ బేబీ షో కింద ఫిట్నెస్ బాగున్న ఇద్దరు శిశువుల తల్లులకు బహుమతులను ఎమ్మెల్యే సత్యప్రభ బహూకరించారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు తరపున ఎమ్మెల్యే సత్యప్రభను ఘనంగా సన్మానించారు. ఆమెకు మాతా శిశువుల సుందర ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి తేపర్తి దేవీరత్న పద్మావతి, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబి ), కాకినాడ జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ), శంఖవరం ఉపసర్పంచ్ చింతమనీడి కుమార్, మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ, మండల వెలుగు పథకం ఏపిఓ. విన్నకోటి శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.వెంకట రజిని, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**



**జగిత్యాల :** నులిపురుగుల నివారణకు 1 నుంచి 19 ఏండ్ల లోపు పిల్లలందరికీ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రం వేయించాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. ఈనెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళ వారం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతమాట్లాడుతూ జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు 2,22,950 మంది ఉన్నారన్నారు. వారికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో 2175 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పా రు. ఈనెల 11న అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధి లోని, ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కళా శాలలు, అంగన్వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా వైద్య ఆరోగ్య సిబ్బంది వేస్తారన్నారు. నులి పురుగులలో ఎలిక పాములు, నులి పురుగులు, కొంకి పురుగులు ఉంటాయని ఇవి పిల్లలు ఆరుబయట మట్టితో ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయన్నారు. పిల్లల్లో నులి పురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, చురుకుదనం లోపించడం, పోషకహార లోపం, ఆకలి లేకపోవడం, వంటి సమస్యలు ఉంటాయన్నారు. దాంతో బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి వికారం మరియు విరేచనాలు లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయన్నారు. దీనివలన పిల్లలు ఏకాగ్రత కోల్పో తారని, పని సామర్థ్యం తగ్గిపో తుందని, హాజరు శాతం తగ్గిపోవడం, పిల్లల్లో కడుపునొప్పి ఇలాంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. ఈ మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్ర భావా లు కలగవని, ఆగస్టు 11 వ తేదీ నాడు ఈ మాత్రలు తీసు కొనని పిల్లలకు ఆగస్టు 18 తేదీన మోప్ అప్ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందితో పంపిణీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతంలో విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల తోపాటు అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోలు మాత్రలు 100శాతం పంపిణీ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా పర్యవేక్షించాలని డీఈవో, డిస్ట్రిక్ ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా సంక్షేమ అధికారులను ఆదేశించారు.ఆనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని, క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని, రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన , డీడబ్ల్యు ఓ డాక్టర్ నరేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యశాఖ అధికారి నారాయణ, సూపర్ ఇండియన్ డాక్టర్ సుమన్, డాక్టర్ చైతన్య సుధా, ఆరోగ్య విద్యా బోధకులు కటకం భూమేశ్వర్, తరాల శంకర్, హెచ్ ఈ ఓ రాజేశం, సూపర్వైజర్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే!

రైతులకు సాగునీ ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు

ఇది ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ



**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు కేసీఆర్ అందించిన ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే..!. నని రైతులకు సాగునీ ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు.. ఇప్పుడు హైదరాబాద్లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ను క్షమించరన్నారు. ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీశారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.‘ 20 నెలలు కావస్తున్నా.. ఇచ్చిన 420 హామీలు అమలు చేయలేక ఇప్పటికే చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి మహాపాపాన్ని మూటగట్టుకున్నారు. బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలకు కూడా ఉరివేస్తే.. మహానగరంలోని కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ను క్షమించరు. రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ దద్దమ్మ సర్కారు, ఇప్పుడు హైదరాబాద్ లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర్ఖత్వానికి పరాకాష్ట.ఇప్పటికే హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసి తీరని నష్టాన్ని కలిగించారు. బీఆర్ఎస్ ప్రగతి ప్రస్థానంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేని రాజధాని వాసులకు మళ్లీ కరెంట్ కష్టాలను పరిచయం చేసిన పాపం రేవంత్దే. ఓవైపు అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, ఇంకోవైపు వర్షాలకు దెబ్బతిన్న రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతుంటే.. ఫ్రీ వాటర్ స్కీమ్ను కూడా గండికొట్టాలని చూస్తున్న రేవంత్కు కర్రు గాల్చి పెట్టేందుకు హైదరాబాద్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు’ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## బయట పడుతున్న నమ్రత మోసాల చిట్టా

**హైదరాబాద్ :** సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తా?జాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తిచారు.సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్థాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్టడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్థాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే ,ఏర్పాటు చేశామంటూ చెప్పింది కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత. కానీ ఆ తరువాత వేగంగా జరగుతున్న పరిణామాలు నిందితురాలు నమ్రత కావాలనే కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఐదురోజుల పాటు పోలీసు కస్టడిలో డాక్టర్ నమ్రత , పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని తెలుస్తోంది. చెప్పిందే చెప్పడం,తాను తప్పు చేయలేదని నమ్మించే? ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో డాక్టర్ విజ్జులతను విదేశాలకు పారిపోతుండగా అమోఈ పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే విజ్జులతకు లుక్ అవుట్ నోటీసులిచ్చిన పోలీసులు ,పాస్ పోర్టు ఎంట్రీ ఆధారంగా గుర్తించి, విదేశాలకు పారిపోకుండా ఆపగలిగారు. డాక్టర్ నమ్రతతో కలసి సరోగసి, ఐవిఎఫ్ లను విజ్జులత నిర్వహించేవారని తేలింది. సరోగసి కోసం వచ్చే దంపతుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్న నమ్రత తనపై ఎవరికీ అనుమానం రాకుండా , సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అనుమతులు విజ్జులత పేరుతో తీసుకున్నట్లుగా విచారణలో తేలింది. తాజాగా నమ్రతతోపాటు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించిన అధికారులు, 2019 నుండి 2025 మధ్య భారీగా వీరి ఖాతాలో నగదు క్రెడిట్ అయినట్లుగా గుర్తించారు. దాంతో వీరి బ్యాంక్ ఖాతాలను కూడా ఫ్రీజ్ చేసే అవకాశాలున్నాయి. ఇన్నాళ్లు రాజస్థాన్ దంపతులు మాత్రమే బయటకు రాగా, తాజాగా మరో ఐదుగురు బాధితులు తామూ సరోగసి పేరుతో నమ్రతా చేతిలో మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. సరోగసి పేరుతో నల్గొండకు చెందిన దంపతుల వద్ద నుండి 11 లక్షలు వసూలు చేయగా, ఓ ఎన్ ఆర్ ఐ వద్ద నుండి 19లక్షలు తీసుకున్నారు.హైదరాబాద్ లో ఓ జంట వద్ద నుంచి 16.5లక్షలు వసూలు చేశారు. మరో జంట వద్ద 12.5 లక్షలు వసూలు చేశారు. పిల్లలు లేని దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కు వస్తే చాలు , సరోగసి వద్దు, ఐవిఎఫ్ ముద్దంటూ మాయమాటలు చెప్పి, నమ్మించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఓవైపు డాక్టర్ నమ్రతను విచారిస్తూనే, కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు నిందితులను కూడా వేరువేరుగా విచారిస్తున్నారు. ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లలో వరుస తనిఖీలు నిర్వహించిన పోలీసులు ,పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

## జూనియర్లకు మంత్రిపదవిచ్చారు నాకివ్వలేదు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**నల్లగొండ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. నేను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదు. నాకు పదవులు కాదు, ప్రజలు ముఖ్యమని అన్నారు. ఎల్బీ నగర్ నుంచి పోటీచేస్తే మంత్రి పదవి వచ్చేది.. అయినా మునుగోడు ప్రజలే ముఖ్యమని ఇక్కడ పోటీచేశానని అన్నారు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి. అప్పుడు..మంత్రి పదవి ఇస్తా అంటేనే కాంగ్రెస్ లోకి బ్యాక్ అయ్యా. జూనియర్ లకు మంత్రి పదవి ఇచ్చి.. నన్ను దూరం పెట్టారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అనేది వాళ్ళ విజ్ఞత. మునుగోడు అభివృద్ధి మాత్రం నా బాధ్యత. పదవుల కోసం దిగజారి కాళ్లు పట్టుకునే నైజం నాది కాదు. వేల కోట్లు దోచుకునే వాడికి పదవులు కావాలి, నాకెందుకు పదవులు. మంత్రి పదవి కావాలా..? మునుగోడు ప్రజలు కావాలా..? అంటే మునుగోడు ప్రజలే కావాలని చెబుతానని అన్నారు. ప్రజల కోసం మరోసారి పదవి త్యాగానికైనా రెడీ.. బీఆర్ఎస్ హయంలో రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరికి తెచ్చా. ప్రజల కోసం మళ్ళీ రాజీనామాకైనా రెడీ అని అన్నారు. ..

## 1611 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు నిధుల విడుదల చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..

నిధులు విడుదల చేస్తామని హామీ



**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంను చేపట్టిందని ఆయన తెలిపారు. అయితే వివిధ దశలో అర్థాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరారని వివరించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం నాడు ఇక్కడ విలేకరులకు తెలిపారు.

# తప్పుడు సాక్ష్యాలతో కేసులు..
# బాబు పాలనంతా అన్యాయమే

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు ఉన్నాయి. న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీకి అన్నిరకాలుగా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు. అడకపోతే అమ్మైనా అన్నం పెట్టదు. కోరకపోతే దేవుడైనా వరం ఇవ్వడు. పిటిషన్ వేయకపోతే, మీరు వాదనలు వినిపించకపోతే న్యాయం కూడా దక్కదు. న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం. చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు. తమకు వ్యతిరేకులని తెలిస్తే చాలు జైళ్లలో వేస్తున్నారు. నీచమైన సంస్కృతిని మనం చూస్తున్నాం.

**బెదిరింపులతో తప్పుడు కేసులు..**

ఒక మనిషిని జైల్లో పెట్టడం అంటే వారి పరువు, ప్రతిష్టలతో ఆడుకోవడం. తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. తప్పుడు వాంగ్మూలాలు, తప్పుడు సాక్ష్యాలతో నడిపిస్తున్నారు. ప్రలోభాలు పెట్టి, బెదిరించి తప్పుడు వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. ఆధారాలు, సాక్ష్యాలు లేకుండా కేవలం తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఇలాంటి పరిస్థితులు చూస్తున్నాం. బాధితుల తరఫున న్యాయవాదులు నిలబడాలి. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదులుగా మీ బాధ్యతలు మరింత పెరిగాయి. ఈ సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు. మన ప్రభుత్వం హయాంలో మనం అనేక రకాలుగా న్యాయవాదులకు తోడుగా నిలిచాం. లా నేస్తం పేరిట న్యాయవాదులకు అండగా ఉన్నాం.

**అట్టడుగు వర్గాలకు తోడుగా నిలిచాం.**

జీపీలు, ఏజీపీల్లో అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చాం. న్యాయవాదుల సంక్షేమ నిధికోసం రూ.100 కోట్లు



కేటాయించాం. ఇన్సూరెన్స్ కోసం 1/3 వాటాగా మన ప్రభుత్వమే ఇచ్చింది. ఇన్ని రకాలుగా మనం న్యాయవాదులకు మేలు చేశాం. ఇప్పుడు ఈ ప్రభుత్వం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ మాదిరిగా న్యాయవాదులను కూడా మోసం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానివి అన్నీ అబద్ధాలు, మోసాలే. అన్ని రంగాల్లో తిరోగమనమే. లా అండ్ ఆర్డర్ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. పురోగతి, అభివృద్ధి అన్నవి కనిపించడం లేదు. అవినీతి విచ్చలవిడిగా ఉంది.

**పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు..**

జగన్ 2.%వా%లో మీ అందరికీ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకి పనిచేసే వారికి డేటాబేస్ పెడుతున్నాం. దీని ఆధారంగానే వీరికి గుర్తింపు ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకోసం ఎవరు పనిచేస్తారో, వారికి ప్రాధాన్యత ఉంటుంది. మరి కొద్ది రోజుల్లో యాప్ కూడా విడుదల చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా.. ఆ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. తన దగ్గరున్న ఆధారాలను, సాక్ష్యాలను యాప్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆటోమేటిక్‌గా ఇవన్నీ డిజిటల్ లైబ్రరీలోకి వస్తాయి. అన్యాయాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చట్టం ప్రకారం చర్యలు ఉంటాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేయకపోయినా దెబ్బలు తింటున్న వ్యక్తికి ఎంత బాధ ఉంటుందో, అన్యాయంగా బాధ పెట్టించిన వ్యక్తికి కూడా అర్థం కావాలి.

**లిక్కర్‌లో భారీగా అవినీతి..**

లిక్కర్‌లో అవినీతి విపరీతంగా ఉంది. ఎంఆర్‌పీ రేట్లకు మించి అమ్ముతున్నారు. ప్రతీ గ్రామంలోనూ వీధికి ఒక బెల్టుషాపు ఉంది. బెల్టుషాపులకూ వేలం వేస్తున్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూములు నడుపుతున్నారు. అక్కడ కూడా ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా అమ్ముతున్నారు. ఉచిత ఇసుక పేరిట దోపిడీ చేస్తున్నారు. ఉచిత ఇసుక ఎవరికి చేరుతోంది?. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు. కొంతమంది పోలీసులు దగ్గరుండి పేకాట క్లబ్బులు నడిపిస్తున్నారు.

**అమరావతిలో కమీషన్ దందా..**

అమరావతిలో అవినీతికి అంతులేకుండా పోతోంది. చదరపు అడుగుకు రూ.4వేలు పెడితే ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయి. అమరావతిలో చదరపు అడుగుకు రూ.10వేలు ఖర్చు చేస్తున్నారు. మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల పేరిట దోపిడీ చేస్తున్నారు. 10 శాతం ఇచ్చి 8 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. మనం రూ. 2.49లకు పీపీఏ చేసుకుంటే, దానిపై విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రూ.4.60 పైసలకు పీపీఏ చేసుకుంటున్నారు. అవినీతికి అంతులేకుండా పోయింది. నియోజకవర్గంలో మట్టి, గ్రావెల్, మైనింగ్, పరిశ్రమలు నడపాలన్నా.. కమీషన్లు ఇవ్వాల్సిందే. పోలీసులు దగ్గరుండి వీటికి సహకరిస్తున్నారు. కళ్ల ముందే కరప్షన్ కనిపిస్తోంది అని ఆరోపించారు.

# పీ4.. పేద కుటుంబాలకు పెద్ద అండ

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటుంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు.



గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి అని సీఎం సూచించారు. ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా అని ముఖ్యమంత్రి అన్నారు.

# ఆపరేషన్ కుంకీ సక్సెస్

**తిరుపతి :** రాష్ట్రంలో 'ఆపరేషన్ కుంకీ' మొదలైంది. కర్ణాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగులతో చేపట్టిన తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి వద్ద మామిడి తోటలను ధ్వంసం చేస్తున్న ఏనుగుల గుంపును కుంకీలు దారి మళ్లించి, అడవుల్లోకి తరిమికొట్టాయి. కృష్ణ, జయంత్, వినాయక అనే పేరు గల కుంకీలు అటవీ ఏనుగులు పంటల వైపు రాకుండా అడ్డుకున్నాయి. మొగిలి గ్రా మ ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉంద నే సమాచారంతో అధికారులు కుంకీ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వర కూ సాగిన ఈ ఆపరేషన్‌లో కృష్ణ అనే కుంకీ చాలా చురు గ్గా పాల్గొందని అటవీశాఖ అధికారులు సోమవారం తెలిపారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెచ్చాక రెండు నెలల శిక్షణ అనంతరం ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుందన్నారు. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపడతామన్నారుమామిడి తోటలు, అరటి తోటలు, మిర్చి తోటలు ఏ పంటనైనా నాశనం చేస్తున్నాయి. రైతులు కాపలా కాసినా ఏం లాభం లేదు. కొన్నిసార్లు ఇంటి పెరటిలోకి వచ్చేసి, గదుల వరకూ చేరిపోయాయి. అటవీ శాఖ ఎంత ప్రయత్నించినా ఏనుగుల గుంపు అదుపులోకి రాలేదు. అక్కడే రంగంలోకి దిగింది 'ఆపరేషన్ కుంకీ'! ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు అటవీ శాఖ ఒక ప్రత్యేక యోచనకు వెళ్లింది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులు తీసుకురావాలని నిర్ణయించారు. వీటిని సాధారణ ఏనుగులా అనుకోవద్దు. ఇవి ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఏనుగులు. అడవిలో దారి తప్పిన, అల్లరి చేస్తున్న, ప్రజలకు ముప్పుగా మారిన ఏనుగుల్ని దారి మళ్లించడంలో ఇవి గజదళ పటాపంజలాలు. ఈసారి కృష్ణ, జయంత్, వినాయక్ అనే మూడు కుంకీ ఏనుగులు రంగంలోకి దిగాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన ఆపరేషన్‌లో ఇవి అద్భుతంగా పని చేశాయి. మొగిలి ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగుల గుంపును పంటప్రాంతాల వైపు రాకుండా అడ్డుకుని, అటవీ దారుల్లోకి మళ్లించాయి. ఎంతోకాలం తర్వాత వచ్చిన గెలుపు శబ్దం రైతులకు ఇది చిన్న విజయం కాదు. ఇది పంట రక్షణ కాదే కాదు.. ప్రాణాల రక్షణ. గత కొన్ని వారాలుగా సరిహద్దు ప్రాంత రైతులు, గ్రామస్థులు భయంతో ఇళ్లే వదిలిపెట్టి పొలాల్లోకి వెళ్లటం మానేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వల్ల, ఆ గ్రామాల్లో మళ్లీ కాస్త నిశ్చింత శాసనం నెలకొంది. ఇది కేవలం మొదటి ఆపరేషన్ మాత్రమే. కుంకీ ఏనుగులను రాష్ట్రానికి ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అటవీ శాఖ అధికారులకు, మావటిలకు, కావడిలకు అభినందనలు తెలియజేశారు. కుంకీ ఏనుగులు అంటే ఏమిటి? వీటి ప్రత్యేకత ఏంటి? కుంకీలు అంటే ఏనుగుల మధ్య అంతరంగిక భాషను, సంకేతాలను అర్థం చేసుకునే శిక్షణ పొందిన ప్రత్యేక ఏనుగులు. ఇవి సాధారణ గజరాజుల్లా అల్లరి చేయవు. మార్గదర్శకుల్లా, నియంత్రకుల్లా పని చేస్తాయి. అడవిలో తప్పిపోయిన ఏనుగులకు ఇది నీ దారి కాదు.. వెనక్కి వెళ్లు అన్నట్టుగా సంకేతాలు ఇస్తాయి. అటవీ శాఖ అధికారులు, మావటిలు వీటిపై అధిక నియంత్రణ కలిగి ఉంటారు కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇలాంటివి చాలా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు ఆ మోడల్‌ను మొదటిసారి ఏపీకి తీసుకురావడం ఇది. రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్‌లోనే మంచి ఫలితాలు రావడం ప్రభుత్వ ప్రణాళికా విజయంలో భాగం అని చెప్పొచ్చు. ఈ తరహా చర్యల అవసరం ఎందుకు ఏర్పడింది? పర్యావరణ మార్పులు, అడవుల సంకుచితత వల్ల జంతువులు నివాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. వాటికి ఆహారం దొరకడం లేదంటే, తాగునీటి కోసం బయటకు వస్తున్నాయి. కానీ వాటివల్ల పంటలు నాశనం అవుతున్నాయి. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. ఏనుగులు అతి పెద్ద వన్యమృగాలు కావడంతో, ఇవి రోడ్డుపైకి వచ్చాయంటే ఆ ప్రాంతమంతా అల్లకల్లోలం అవుతుంది. అందుకే వాటిని హింసించకుండా, వాటిని గమనించగలిగే, క్రమబద్ధంగా అడవిలోకి మళ్లించగలిగే మార్గంగా కుంకీలు ఉపయోగపడతాయి. ఇదే మొదటి అడుగు.. మరెన్నో ముందున్నాయి! పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా ఈ విజయవంతమైన మొదటి ఆపరేషన్‌తో ఏపీ ప్రభుత్వం ఆపరేషన్ కుంకీని మరింత విస్తరించబోతోంది. తదుపరి ఆపరేషన్‌ను పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు ఏర్పాట్లు మొదలయ్యాయి. సరిహద్దు రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా, వన్యప్రాణుల్ని హింసించకుండా నిర్వహించే విధానానికి ఇది మార్గదర్శకమవుతుంది. ఏనుగులు అడవిలో ఉన్నాయంటే.. అటవీ సంపద. కానీ అదే ఏనుగులు గ్రామాల్లోకి వస్తే ప్రమాదం. ఈ రెండు మధ్య సానుకూల సమతుల్యత కోసం కుంకీ ఏనుగుల జోక్యం అనివార్యం.

## మరింత కొత్తగా..
## వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తాం

-మొదటిపేజీ తరువాయి

నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు తెలిపారు.

**పంపిణీ ఇలా...**

మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నెలలో 15 రోజుల పాటు రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.

## మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం

**అమరావతి:** అమరావతిలో పనులు జరగట్లేదని అసత్యప్రచారం చేసే వాళ్లు .. వచ్చి కళ్లతో చూడాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సూచించారు. రాజధాని అమరావతిలో వివిధ కాలువల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడిందని వెల్లడించారు. ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సింగపూర్‌లో ఉన్న అత్యున్నత నిర్మాణ ప్రమాణాలు ఇక్కడ అమలు చేస్తామని వెల్లడించారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాజధాని రైతుల సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## అందుకే ఆరాటపడుతున్న జగన్



**గుడివాడ, ఆగస్ట్ 05:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. దానిని కాపాడుకోవడానికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా అని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతే కానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో జగన్ ముఠా లూటీల సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. 2024లో జగన్ నుండి.. ఏపీ ప్రజలు విముక్తి పొందారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన కంటే దారుణంగా ఉండే.. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు కోరుకుంటారని వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని భావనతో.. రాష్ట్రంలో అశాంతి, అరాచకం సృష్టిస్తున్నారంటూ వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తాడేపల్లి కొంప దాటి బయటికి వచ్చిన దాఖలాలు ఉన్నాయా? అంటూ వైఎస్ జగన్ ఈ సందర్భంగా నిలదీశారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు పెదన, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు గ్రామాల్లోని కాలువలు, లాకులకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యా గ్రామస్తుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రి నిమ్మల వెంట పెదన,గుడివాడ ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము ఉన్నారు.

## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి



-మొదటిపేజీ తరువాయి

వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మైనారిటీ శాఖలోని అన్ని ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని, ఆస్తుల రక్షణ, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ -2026 కోసం యాత్రికుల నుండి దరఖాస్తు గడువు చివరి తేదీ 7 నాటికీ రాష్ట్రానికి కేటాయించిన కోటా 2556 కంటే తక్కువ కాకుండా దరఖాస్తులు అందేలా చూడాలని హజ్ కమిటీ ఈవో ను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హాజ్ యాత్రకు సంబంధించి ఇప్పటివరకు 2,222 దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను సకాలంలో తీసుకోవాలని వక్ఫ్ బోర్డు సిఈవో కు మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మైనారిటీ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆయా శాఖల ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు.





# మృణాల్ ఠాకూర్‌తో 'ధనుష్' డేటింగ్?

పాపులర్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్, ధనుష్ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కొద్దిరోజులుగా హిందీ బెల్ట్‌లో ఈ డేటింగ్ పుకార్లు హల్‌చల్ చేస్తున్నాయి. దీనంతటికి కారణం వీరిద్దరూ కొన్ని ఈవెంట్‌లలో సన్నిహితంగా కనిపించడమేనని చెప్పుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వారిద్దరూ కలిసి ఒక వేడుకలో కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. ఆగష్టు 1న మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ పాల్గొన్నారు. పార్టీ వీడియోలో ధనుష్ ఆమె చేతిని పట్టుకుని ఆత్మీయంగా మాట్లాడుతున్న దృశ్యం ఒకటి వైరల్ అయింది. ఆపై మృణాల్ ఠాకూర్ నటించిన కొత్త సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు ధనుష్ ప్రత్యేకంగా ముంబైకి వెళ్లారు. స్క్రీనింగ్ సమయంలో ధనుష్ చెవిలో మృణాల్ ఏదో గుసగుసలాడటం కనిపించింది. జులై 3న ధనుష్, ఆనంద్ ఎల్. రాయ్ బాలీవుడ్ సినిమా 'తేరే ఇష్క్ మే' షూటింగ్‌ను ముగించాడు. ఈ సందర్భంగా జరిగిన పార్టీకి మృణాల్ హాజరయ్యారు. అక్కడ కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. వారిద్దరితో పాటు తమన్నా భాటియా, కనికా ధిల్లాన్, భూమి పెడ్నేకర్ కూడా కనిపించారు. ఇలా పలు సందర్భాల్లో వారిద్దరూ కెమెరాలకు కనిపిస్తూ ఉండటంతో డేటింగ్ రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ధనుష్ గానీ, మృణాల్ గానీ ఈ పుకార్లపై అధికారికంగా స్పందించలేదు. నెటిజన్లు మాత్రం వీడియోలు షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. వారు ఒకరితో ఒకరు డేటింగ్ చేస్తున్నారని కనీసం వారికి అయినా తెలుసా..? అంటూ రూమర్స్ వ్యాప్తి చేసే వారికి పంచ్ డైలాగ్‌తో ఇచ్చాడు.



# టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమాకు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ గ్రీన్ సిగ్నల్!

ఓ వైపు అందాలను ఆరబోస్తూనే.. మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రలను చేస్తూ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్న బాలీవుడ్ భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఈ శ్రీలంకన్ బ్యూటీ కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్, ఫతేహ్ సినిమాలతోపాటు చాలా ప్రాజెక్టుల్లో మెరిసింది. ఈ భామ ఫీ మేల్ సెంట్రిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ టాలీవుడ్ డైరెక్టర్‌తో సినిమా చేసేందుకు రెడీ అయిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. పేపర్ బాయ్, అరి సినిమాలతో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వీ జయ శంకర్. ఈ డైరెక్టర్ ఓ స్క్రిప్ట్‌ను జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌కు వివరించగా.. కథనం, తన పాత్ర నచ్చడంతో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వెంటనే సినిమాకు ఓకే చెప్పిందని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ వీఎఫ్ఎక్స్ ఎలిమెంట్స్‌తో డిజైన్ చేసిన స్క్రిప్ట్ ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించడం పక్కానట. అంతేకాదు మేకర్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. తాజా టాక్ ప్రకారం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రాబోతున్నట్టు సమాచారం. డైరెక్టర్ జయశంకర్ స్క్రిప్ట్‌కు ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో బిజీగా ఉన్నాడని.. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే త్వరలోనే సెట్స్‌పైకి తీసుకెళ్లడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇదివరకెన్నడూ చూడని నయా అవతార్‌లో కనిపించబోతుందట.



# బ్లాక్ కలర్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న దెయ్యం పిల్ల..

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడుదలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. కుర్రాకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడి లేటెస్ట్ ఫోటోలు మాత్రం పిచ్చెక్కిస్తున్నాయి.

## 'ఓలే ఓలే' పాట వచ్చేసింది.. మాస్ స్టెప్పులతో ఆకట్టుకున్న రవితేజ, శ్రీలీల

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్. కర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మెప్పించి.. సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. మొదటి గీతంగా విడుదలైన 'తు మేరా లవర్' అందరినీ ఉర్రూతలూగించింది. ఇప్పుడు రెండవ గీతంగా 'ఓలే ఓలే'ను విడుదల చేసింది చిత్ర బృందం. అందరూ కాలు కదిపేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ గీతముంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల తెరపై కనిపిస్తే ఆ సందడే వేరు. 'ఓలే ఓలే' పాటతో ఈ జోడి మరోసారి ఆకట్టుకుంది. ఇద్దరూ పోటాపోటీగా నర్తించి పాటను మరో స్థాయికి తీసుకెళ్ళా రు. రవితేజ తన వింటేజ్ స్టెప్పులతో అలరించారు. శ్రీలీల తన అసాధారణ నృత్య ప్రతిభతో మరోసారి కట్టిపడేశారు. ఇద్దరూ కలిసి ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా తెరపై మెరుపులు మెరిపిస్తున్నారు.



## 'కూలీ' విడుదలైన వెంటనే ఖైదీ 2 పట్టాలెక్కుతుంది : లోకేష్ కనగరాజ్



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగార్జున, ఆమిర్ ఖాన్, శృతి హాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తున్నాడు లోకేష్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'ఖైదీ 2' సినిమాపై స్పందించాడు. కూలీ సినిమా విడుదలైన వెంటనే ఖైదీ 2 సినిమా పట్టాలెక్కుతుందని లోకేష్ కనగరాజ్ తెలిపారు. ఇది లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లోని ఒక భాగమని, మొదటి సినిమా 'ఖైదీ'కి ఇది సీక్వెల్ అని ఆయన అన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి 35 పేజీల వరకు తాను స్టోరీ రాసుకున్నానని.. స్టోరీ కూడా మంచిగా వచ్చిందని తెలిపాడు. కార్తీ కథానాయకుడిగా నటించిన ఖైదీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీనికి కొనసాగింపుగా 'ఖైదీ 2'ను తెరకెక్కించబోతున్నాడు లోకేష్.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com